RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష
# ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న ప్రత్యక్ష ప్రజా గొంతుక (RNI:TGTEL/25/A1032) తెలుగు దినపత్రిక మరియు ప్రజా గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.



Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 105 పేజీలు: 08 సోమవారం29సెప్టెంబర్2025




# భవిష్యత్తు కోసం ‘ ఫ్యూచర్ సిటీ ‘

ప్రజా గొంతుక డెస్క్ ఇది నా కోసమో, నా కుటుంబం కోసమో కాదు.. భవిష్యత్ తరాల భవిష్యత్తు కోసం ‘ ఫ్యూచర్ సిటీ ‘ నిర్మాణం అని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఆదివారం రంగా రెడ్డి జిల్లా కందుకూరు మండలం మీర్ ఖాన్ పేట లో భారత్ ఫ్యూచర్ సిటీలో శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లడుతూ మంచి సంకల్పంతో తలపెట్టిన ఈ భారత్ ఫ్యూచర్ సిటీ ప్రారంభోత్సవానికి వరుణదేవుడు కూడా సహకరించాడు. చాలా మంది కుట్రలు కుతంత్రాలు చేస్తున్నారు.. నోటికొచ్చింది మాట్లాడుతున్నారు ఇక్కడ నాకేదో భూములు ఉన్నాయని.. అందుకే ఫ్యూచర్ సిటీ నిర్మిస్తున్నారని ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. ఆనాడు కులీకుతుబ్ షా హైదరాబాద్ నగరానికి అంకురార్పణ చేశారు నిజాం కాలంలో సికింద్రాబాద్ ను అభివృద్ధి చేశారు.. ఆ తరువాత ఉమ్మడి రాష్ట్రంలో సైబరాబాద్, సిలికాన్ వ్యాలీ అభివృద్ధి జరిగిందని పేర్కొంటూ గతం నుంచి మనం నేర్చుకోవలసింది ఎంతో ఉంది. మన భవిష్యత్ తరాల కోసం ఫ్యూచర్ సిటీని నిర్మించుకోవాల్సిన అవసరం ఉంది. ప్రపంచ నగరాలు భారత్ ఫ్యూచర్ సిటీ గురించి చర్చించుకునేలా నగరాన్ని అభివృద్ధి చేసుకుందాం అన్నారు.




# గ్రూప్-2 తుది ఫలితాలు విడుదల!

ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణలో అభ్యర్థులు ఎంతగానో ఎదురు చూస్తున్న గ్రూప్–2 తుది ఫలితాలు విడుదలయ్యాయి. ఈ మేరకు తుది ఫలితాల జీఆర్ఎల్ను టీజీపీఎస్సీ చైర్మన్ బుర్రా వెంకటేశం ఆదివారం విడుదల చేశారు.మొత్తం 18 రకాల పోస్టులకు సంబంధించి.. ఎంపికైన వారి జాబితాను టీజీపీఎస్సీ తన వెబ్సైట్లో అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు. 783 పోస్టులకు గానూ 782 పోస్టులకు ఎంపికైన వారి జాబితాను టీజీపీఎస్సీ ప్రకటించింది. ఒక వెకెన్సీని విత్ హెల్డ్లో పెట్టినట్లు అధికారులు వెల్లడించారు.




# బీసీసీఐ అధ్యక్షుడిగా మిథున్ మన్హాస్

ప్రజా గొంతుక డెస్క్ బీసీసీఐ అధ్యక్షుడిగా మాజీ ఐపీఎల్ ఆటగాడు, మాజీ జమ్మూ కశ్మీర్ క్రికెటర్ మిథున్ మన్హాస్ నియామకమయ్యారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి జితేంద్ర సింగ్ అభినందనలు తెలిపారు

# స్థానిక ఎన్నికల్లో పార్టీలను బొంద పెట్టాలి

ప్రజా గొంతుక డెస్క్ రెండు పార్టీలను స్థానిక సంస్థల ఎన్నికల్లో బొంద పెట్టాలని కేటీఆర్ పిలుపునిచ్చారు.బీఆర్ఎస్ జనగర్జన సభలో కేటీఆర్ మాట్లాడారు. “ఆయన నల్లమల పులి కాదు.. నల్లమల్ల నక్క.. కొండగల్ ప్రజలు తరిమి కొడతామంటున్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక 8 లక్షల పెళ్లిళ్లు అయ్యాయి. ఒక్కరికి కూడా తులం బంగారం ఇవ్వలేదు. గ్రామగ్రామానికి, గడప గడపకి బాకీ కార్డ్ పంచాలి. రేవంత్ మాట్లాడే గలీజ్ మాటలు ఏ ముఖ్యమంత్రి అయినా మాట్లాడారా? రేవంత్ రెడ్డి ఓటుకి నోటు దొంగ.. 50 లక్షలతో దొరికిన దొంగ” అని చెప్పారు.“






# యూనివర్సిటీ ఏర్పాటుతో ప్రత్యేక గౌరవం

ప్రజా గొంతుక డెస్క్ మంత్రి సీతక్క మాట్లాడుతూ సమ్మక్క-సారలమ్మ ట్రైబల్ యూనివర్సిటీ ఏర్పాటుతో ములుగు జిల్లాకు ప్రత్యేక గౌరవం లభిస్తుందని, గిరిజన విద్యార్థుల ప్రతిభను వెలికి తీయడానికి ఇది బలమైన వేదిక అవుతుందని అన్నారు.

RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

సోమవారం29సెప్టెంబర్2025

# వంద పడకల ఆసుపత్రి నిర్మాణ కృషిలో

## బిఆర్ఎస్ పార్టీ పాత్ర పెద్ద గుండు సున్నా



సూరం శెట్టి కిషోర్ ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు మధిర పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ మాట్లాడుతూ మధిర పట్టణంలో 100 పడకల హాస్పటల్ మంజూరు కి కృషి చేసింది భట్టి విక్రమార్క ఈ విషయాన్ని అంగీకరించలేక తమ మనుగడ కోసం పిచ్చికూతలు కుస్తున్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రతి విషయానికి ఉలిక్కిపడుతున్న బిఆర్ఎస్ పార్టీ నాయకులారా వంద పడకల హాస్పిటల్ మేము తెచ్చామని ఏనాడు చెప్పలేదు కానీ మా నాయకుడు భట్టి విక్రమార్క ప్రతిపక్ష నాయకుడిగా రాష్ట్రవ్యాప్తంగా నూతన హాస్పిటల్స్ ఏర్పాటు చేయాలని మధిర పట్టణానికి వంద పడకల హాస్పిటల్ కావాలని ఆనాడు అసెంబ్లీలో చేసిన పోరాటానికి భయపడి బిఆర్ఎస్ ప్రభుత్వం మధిర లో వంద పడకల హాస్పిటల్ నిర్మాణానికి మంజూరు చేసింది.మీ పార్టీ పది సంవత్సరాలు అధికారంలోకి ఉండి మధిరకు వంద పడకల హాస్పిటల్ తప్ప ఇంక ఏ పని చేయలేదు. అది కూడా అసంపూర్తిగా నిర్మించారు దాన్ని పూర్తిచేసే బాధ్యత భట్టి విక్రమార్క గారు తీసుకొని పనులు చేయిస్తున్నారు. మధిర నియోజకవర్గానికే పరిమితమైన మీ జిల్లా నాయకుడు జిల్లా పరిషత్ చైర్మన్ గా ఎన్ని నిధులు మధిర నియోజకవర్గానికి తెచ్చాడో బహిరంగంగా చెప్పగలరా చర్చకు మేము సిద్ధం వంద పడకల హాస్పిటల్స్ ప్రారంభిస్తే కెసిఆర్ కి మంచి పేరు వస్తుందని ఓట్లు పడతాయి అనుకునే పిచ్చి పువ్వుల్లారా కాంగ్రెస్ పార్టీ నాగార్జునసాగర్ డ్యామ్ నుంచి మొదలుపెట్టి అనేక రోడ్లు కాలేజీలు పరిశ్రమలు ఆనకట్టలు, జాతీయ రహదారులు ఇందిరమ్మ ఇల్లు ఇలా చెప్పుకుంటూ పోతే కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి పనులకి ప్రజలు ఓట్లు వేస్తే మీకు డిపాజిట్లు కూడా రావు... మీ తెలివి ఇంతే అని అర్థం అవుతుంది.ప్రజల సొమ్ము అని ఇప్పుడు గుర్తొచ్చిందా మీకు వంద పడకల హాస్పిటల్ కెసిఆర్ పేరు రావటానికి మీ నాయకుడు సొంత డబ్బులు కావు అవి.అది ప్రజల డబ్బు ప్రజల డబ్బులు ఖర్చు పెట్టి కమిషన్ల రూపంలో దోచుకున్నారు. మీరు పది సంవత్సరాలు గా పెట్టిన పథకాలు మొత్తం మీ బాబు ముల్లె నా అప్పుడు తెలియలేదా ప్రజల డబ్బు అని ఇప్పుడు ప్రజల డబ్బు అని తెలిసిందా.మీరు అధికారంలో ఉన్న పది సంవత్సరాలు కాంట్రాక్టర్లకు డబ్బులు ఇవ్వక బిచ్చమెత్తుకుంటున్నారు కెసిఆర్ కేటీఆర్ మీ జిల్లా పరిషత్ నాయకుడు 10- 20 శాతం అని కాంట్రాక్టర్లు బెదిరించి బిల్లులు ఇవ్వకుండా బిచ్చమెత్తుకునేలా చేసి ఇప్పుడు వారికి కాంగ్రెస్ ప్రభుత్వం బిల్లును ఇస్తుంటే కమిషన్లు రాలేదని బాధపడుతున్నారు మీరు. స్వయానా మీ నాయకుడు కూతురే మీరు తీసుకున్న కమిషన్ల మీద మాట్లాడుతుంటే మీకు సిగ్గు అనిపించడం లేదా.మీరు అధికారంలో ఉన్నప్పుడు ముఖ్యమంత్రి జిల్లాలకు వస్తుంటే ప్రతిపక్ష నాయకులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లో ఉంచిన ఘనత మీది, నేడు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో అరెస్టులు లేదు. మీరా రాజకీయాల గురించి మాట్లాడేది మీది ఒక రాజకీయ పార్టీనా మీరు రాజకీయాల గురించి మాట్లాడుతుంటే దయ్యాలు వేదాలు వల్లిస్తున్నట్టుగా ఉంది.పది సంవత్సరాల్లో మీరు 10 కోట్ల సీఎం రిలీఫ్ ఫండ్ ఇస్తే మధిర నియోజకవర్గంలో రెండు సంవత్సరాలనే ఐదు కోట్ల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీది మల్లు భట్టి విక్రమార్కది.మీకు దమ్ముంటే బహిరంగంగా చర్చకు రండి మీరు 10 సంవత్సరాలు అధికారంలో చేసిన అభివృద్ధి. మేము కేవలం రెండు సంవత్సరంలోనే చేసిన అభివృద్ధి గురించి బహిరంగంగా మాట్లాడటానికి సిద్ధంగా ఉన్నాం.ఆర్లెడీ నాలుగు సార్లు భట్టి మీద ఓడిపోయిన మీకు రాజకీయ సన్యాసం ఎప్పుడో వచ్చింది.కొత్తగా వచ్చేది ఏమిలేదు.మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఐలూరి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఐలూరి సత్యనారాయణ రెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కర్నాటి రామారావు నిడమనూరు వంశీకృష్ణ పత్తిపరపు సంగయ్య మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ జహంగీర్ డివిజన్ కమిటీ అధ్యక్షులు మైలవరపు చక్రి చిలుకూరు గ్రామ శాఖ అధ్యక్షుడు రావిరాల సత్యనారాయణ యూత్ కాంగ్రెస్ నాయకులు సాలిక సురేష్ దూదేకుల జాని మొదలగు వారు పాల్గొన్నారు.

# “సామాజిక విషయాల పట్ల అవగాహన”

## లేకుండా ప్రకటనలు చేయడం సరైనది కాదు



ఓడిత్యా లాలు నాయక్ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు తెలంగాణ గిరిజన సంఘం మధిర మండల అధ్యక్షులుపేద ప్రజలు చేసే పోరాటానికి అధికార అహంకారంతో పేదలపై వేసే కేకలకి తేడా ఉంది.మేము చేసేది పోరాటంమేము అడిగేది నినాదంమరి మీరన్నట్లు కేకలు ఎవరివి? మీకు అర్థమైంది అనుకుంటాను.బహుశా అంతా సామాజిక జ్ఞానం ఉంటే పోరాటాన్ని హేళన చేస్తూ కేకలని అజ్ఞానంగా మాట్లాడరు. పేదలకు మీరు ఇందిరమ్మ ఇల్లు ఇచ్చారా? లేదా....?మీరు ఇందిరమ్మ ఇల్లు ఇచ్చినవారు పేదవారా....? సిపిఎం పార్టీ చెప్పిన వాళ్లకు ఇల్లు ఇమ్మని ఎప్పుడు సిపిఎం పార్టీ నాయకులు అడగలేదు.రాష్ట్రంలో మీరు వెలగబెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడానికి కొన్ని నిబంధనలను ప్రవేశపెట్టింది. బహుశా ఆ నిబంధనలు ఏమిటి ? అని విషయం పట్ల మీకు స్పష్టమైన జ్ఞానం ఉండి ఉన్నట్లయితే పేద ప్రజల పోరాటం, రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఉత్తరువు కు లోబడి ఉంది అనే విషయం మీకు జ్ఞానోదయం అయ్యేది. ఇందిరమ్మ కమిటీలు అంటున్నారు ఈ ఇందిరమ్మ కమిటీలను ప్రజలు ఎన్నుకున్నారా? లేదా వీరు ఏమైనా ప్రభుత్వ ఉద్యోగులా? మీకు భారత రాజ్యాంగం పట్ల విషయపరిజ్ఞానం ఉంటే ఈ ఇందిరమ్మ కమిటీలు అనేవి రాజ్యాంగ విరుద్ధం అనే విషయం అర్థమయ్యేది. ఈ ఇందిరమ్మ కమిటీలు నాయకులు ఇళ్లను కొందరుపప్పు బెల్లం లాగా అమ్ముకుంటున్నారు. మరికొందరు తమ కాళ్ళ దగ్గరకు వచ్చిన వారికి మాత్రమే ఇల్లు ఇస్తామని క్రింది కులాలను వేధిస్తున్నారు. తమ పార్టీ జెండా కప్పుకుంటేనే ఇల్లు ఇస్తామని బెదిరించి లొంగ తీసుకుంటున్నారు. ఇలాంటి వాస్తవాలు సాధారణంగా ప్రజలతో సంబంధాలు ఉన్న ప్రతి నాయకుడికి తెలుస్తాయి మీకు కూడా తెలిసి ఉంటుంది అనుకుంటున్నాను.ఎన్నికల కోసం సిపిఎం ఎప్పుడు హడావుడి చేయదు, పదవుల కోసం కుట్రలు చేయడం పార్టీలు మారడం తప్పుడు వాగ్దానాలు చేయడం ప్రజలను మోసం చేయడం సిపిఎం రాజకీయ విధానం కాదు. నిస్వార్ధంగా ప్రజాక్షేత్రంలో పేదల పక్షాన పోరాటమే సిపిఎం రాజకీయ విధానంఈ విషయం మీకు తెలియకపోతే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు యనమల రేవంత్ రెడ్డిచేసిన ప్రకటనలు ద్వారా కమ్యూనిస్టుల రాజకీయ విధానం ఉన్నతి స్పష్టం అవుతుంది. సిపిఎం పార్టీ మధిర ఎండిఓ ని ఎందుకు సస్పెండ్ చేయాలో పది రకాల కారణాలను వివరించింది చేతనైతే ఒక్క కారణానికి సరైన సమాధానానికి ప్రయత్నం చేయండి. రాజకీయంగా ప్రజలకు జవాబుదారీతనాన్ని కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు పాతరేసింది. రాజ్యాంగబద్ధంగా వ్యవహరించాల్సిన ప్రభుత్వ అధికారులు కూడా దిగజారి పోతే ప్రజాస్వామ్యానికి పెనుముప్పు జరిగినట్టే. మీరు ఇంకా నిజమైన పేదలకే ఇల్లు ఇచ్చాము అనే భ్రమలో ఉంటే, రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులుకు లో బడి ఇల్లు ఇచ్చాము అనే భ్రమలో ఉంటేమా ప్రాంతమైన ఖమ్మంపాడు చిలుకూరు దెందుకూరు ఏ గ్రామానికి అయినా రండి మీ భ్రమలను తొలగించి వాస్తవాలను చూపిస్తాము. అర్హత ఉండి పార్టీ మారే నాయకులు చేసే కుట్రల వల్ల 30 మందికి పైగా అత్యంత నిరుపేదలు ఇల్లు రాని దృశ్యాలు ఒకే ఇంట్లో రెండు ఇందిరమ్మ ఇల్లు ప్రభుత్వ ఉద్యోగులకు ఇందిరమ్మ ఇల్లు పొలం ఉన్నవారికి ఇందిరమ్మ ఇల్లుతమ కాంగ్రెస్ నాయకుల గొప్ప గొప్ప కార్యాలు ప్రజలకు తెలియచెబుదాం మీడియా సోదరుల సహాయంతో వాస్తవాలు వెలికి తీద్దాం రండి గౌరవ కాంగ్రెస్ నాయకులరా చిట్టి బాబు మీడియా సమక్షంలో మా గ్రామంలో వాస్తవ విషయాలను ప్రజలకు తెలియజేసేందుకు సిద్ధమని అన్నారు. అర్థంపర్థం లేని ప్రకటనలతో ప్రజలను గందరగోళం పరచి సిపిఎం నాయకులు పై తప్పుడు ప్రచారం చేస్తే పేద ప్రజలు చేసే పోరాటం పై తప్పుడు ప్రచారం చేస్తే తప్పులు ఒప్పులు అయిపోవు అనిగొర్రెల మేకల పెంపకం దారుల సంఘం నాయకులు బాజినేని వెంకట నరసయ్యవ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు అంగడాల అమరయ్యకుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం మండల నాయకులు మేదర రవి అన్నారు.

# మాగి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎంబిబిఎస్ సీట్

## సాధించిన గార్లపాటి మనిషా కు స్టెతస్కోప్ వితరణ....



ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు చింతకాని మండలంలోని పాతర్లపాడు గ్రామానికి చెందిన గార్లపాటి సైదులు -ఏసుకర్ణ దంపతుల కూతురు గార్లపాటి మనీషా పాతర్లపాడు గ్రామానికి వన్నె తెచ్చారు.నీట్ ఎంట్రెన్స్ ఎగ్జామ్ రాసి స్టేట్ లెవెల్ లో 3915 ర్యాంకు సాధించి ఖమ్మం ప్రభుత్వ మెడికల్ కాలేజీలో ఎంబిబిఎస్ సీట్స్ సాధించిన విద్యార్థినికి మాగి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘన సన్మానం మరియు స్టెతస్కోప్ వితరణ ఇవ్వడం జరిగింది.ఇది గ్రామానికి నిజంగా గర్వకారణం మీ కృషి పట్టుదల ఫలించిందని మాగి ఫౌండేషన్ వ్యవస్థాపకులు మాగి ముఖేష్ హర్షం వ్యక్తం చేశారు. వీళ్ళ నాన్న తనకున్న రెండు గేదెలు మేపుకొని పాలు అమ్ముకుంటాడు తల్లి రోజు కూలి పని చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు. కడు పేదరికం అనుభవిస్తున్న ఈ విద్య కుసుమం ప్రభుత్వ పాఠశాల కళాశాలలో చదివి పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చు అనే నిరూపించింది.భవిష్యత్తులో ఒక మంచి వైద్యురాలుగా ప్రజలకు సేవ చేయాలని మనసారా కోరుకుంటున్నామని అన్నారు. నీ ప్రయాణం విజయాలతో నిండిపోవాలని మాగి ఫౌండేషన్ వ్యవస్థాపకులు అభినందించారు. ఈ కార్యక్రమంలో స్వేరో మధిర నియోజకవర్గం అధ్యక్షులు శ్యామ్, మధిర నియోజకవర్గం బిఎస్పి పార్టీ నాయకులు దారెల్లి రమేష్ దారెల్లి సురేష్ మాతంగి వెంకయ్య మాతంగి రాము మాగి యశ్వంత్ గట్టిగుండె విక్కీగ్రామస్తులు మరియు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.









# అమ్మవారి మండపం వద్ద

## ప్రారంభమైన అన్నదాన కార్యక్రమం

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు మధిర పట్టణం స్థానిక లడక బజారులో దేశభక్త యువజన సంఘం ఆధ్వర్యంలో శ్రీదేవి నవరాత్రి మహోత్సవములు దిగ్విజయముగా కొనసాగుతున్నాయి. అమ్మవారి ఉత్సవములు ఆదివారం ఏడవ రోజుకు చేరుకున్నాయి. అమ్మవారు అన్నపూర్ణాదేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా పూజా కార్యక్రమంలో నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదములు అందజేశారు. అన్నపూర్ణాదేవి అలంకారం సందర్భంగా శ్రీ దీవించమ్మ దుర్గమ్మ ఉత్సవ కమిటీ సభ్యుల( బంజారా కాలనీ)వారి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మధిర సాక్షి ఆర్సీ ఇంచార్జ్ సీనియర్ జర్నలిస్ట్ మధిర ప్రధాన మీడియా ప్రెస్ క్లబ్ గౌరవ సలహాదారులు స్వామి రెడ్డిని మధిర నడక బజార్ దేవభక్త యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ అన్నదాన కార్యక్రమం లో ప్రధాన మీడియా ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు తాగి బాలస్వామి ఉపాధ్యక్షులు సుంకర సీతారాం భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


# గాంధీ జయంతి రోజున హాలియా మున్సిపాలిటీలో

## మాంసం విక్రయాల నిషేధం....

కమిషనర్ ఎం రామదుర్గ రెడ్డి...పురపాలక సంఘం, హాలియాప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ షేక్ షాకీర్: హాలియా: సెప్టెంబర్:28నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం హాలియా మున్సిపాలిటీ పరిధిలోని చికెన్, మటన్, ఫిష్ వ్యాపారస్తులకు తెలియజేయునది ఏమనగా, తేదీ 02.10.2025 (గురువారం) నాడు మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా మున్సిపాలిటీ పరిధిలో ఎలాంటి మాంసం విక్రయం చేయరాదు.ఈ సందర్భంగా వ్యాపారులు మున్సిపాలిటీ ఆదేశాలను కచ్చితంగా పాటించవలసినదిగా కోరడమైనది.అంతేకాకుండా, ఈ నిర్ణయం విషయమై ముందస్తుగా అన్ని మాంసం విక్రయదారులకు నోటీసులు జారీ చేయబడినవి.అందువలన వ్యాపారస్తులు మున్సిపాలిటీ సూచనలను గౌరవించి, మహాత్మా గాంధీ జయంతి రోజున ఎలాంటి మటన్ , చికెన్ , ఫిష్ , బీఫ్ మరియు ఎలాంటి మాంసం విక్రయం జరగకుండా సహకరించవలసిందిగా కోరుతున్నాము.







# నర్మాడ నూతన విశ్వకర్మ సంఘం

## ఎన్నికలు ఉత్సాహంగా

అధ్యక్షుడిగా పెద్దోజి మాధవచారి, నూతన కమిటీ బాధ్యతలు స్వీకారంశంషాబాద్, సెప్టెంబర్ 28(ప్రజా గొంతుక) నర్మాడ సమీపంలోని ఫంక్షన్ హాల్లో ఆదివారం ఘనంగా జరిగిన విశ్వకర్మ సంఘం సమావేశంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నికల్లో విశ్వకర్మ సంఘం అధ్యక్షుడిగా ఆంధ్రప్రభ రిపోర్టర్ పెద్దోజి మాధవచారి బాధ్యతలు చేపట్టగా, ఉపాధ్యక్షుడిగా కమ్మరి ప్రకాష్ చారి, జనరల్ సెక్రటరీగా పెద్దోజు సుదర్శన చారి, జాయింట్ సెక్రటరీగా పెద్దోజు అరవింద్, కోశాధికారులుగా కమ్మరి పాండు చారి, ఏ. గౌతమ్ చారి, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్‌గా కమ్మరి నరసింహ చారి, పి. శ్రీశైలం చారి, కే. ప్రభు చారిలు ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా ఎన్నికైన అధ్యక్షుడు పెద్దోజి మాధవచారి మాట్లాడుతూ, “సభ్యుల విశ్వాసానికి తగిన విధంగా సంఘ అభివృద్ధికి కృషి చేస్తాను. సమాజంలో విశ్వకర్మ వర్గం మరింత బలపడేలా కృషి చేయడం నా ప్రధాన ధ్యేయం” అని స్పష్టం చేశారు. ఉపాధ్యక్షుడు కమ్మరి ప్రకాష్ చారి మాట్లాడుతూ, “అందరి ఐక్యతే మన బలం. కొత్త కమిటీ అందరి సహకారంతో సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమాలు చేపడుతుంది” అన్నారు. జనరల్ సెక్రటరీ పెద్దోజు సుదర్శన చారి మాట్లాడుతూ, “సంఘంలో యువతను ముందుకు తీసుకువచ్చి, వారి ప్రతిభను వినియోగించుకోవడానికి ప్రత్యేక దృష్టి పెట్టబోతున్నాం” అని పేర్కొన్నారు. కోశాధికారులు కమ్మరి పాండు చారి, ఏ. గౌతమ్ చారిలు మాట్లాడుతూ, “ఆర్థిక వ్యవహారాల్లో పారదర్శకత పాటించి, సభ్యుల నమ్మకాన్ని నిలబెట్టుకుంటాం” అని హామీ ఇచ్చారు. అలాగే ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ కమ్మరి నరసింహ చారి, పి. శ్రీశైలం చారి, కే. ప్రభు చారిలు మాట్లాడుతూ, “కమిటీతో కలసి సమాజానికి మేలు చేసే కార్యక్రమాలను చేపడతాం” అని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా సంఘ సభ్యులు కొత్త కమిటీకి హార్దిక అభినందనలు తెలుపుతూ, భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని ఆకాంక్షించారు.



RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# చావో రేవో ఇక్కడే తేలాలి

కలెక్టరేట్ పక్కనే ఆదివాసీల దీక్ష ప్రజా గొంతుక న్యూస్ సెప్టెంబర్ 28/ కొత్తగూడెం : కలెక్టరేట్ ప్రాంగణం పక్కనే ధర్నా చౌక్‌లో ఒకపక్క ఆదివాసీలు తమ సాగు భూమి కోసం, చేతిలో చంటి పిల్లలను పెట్టుకొని, చేస్తున్న నిరసన దీక్ష ఏడవ రోజుకు చేరింది. ఆదివాసీ జిల్లా అయిన భద్రాద్రి కొత్తగూడెంలో, సుమారు 200 మంది ఆదివాసీలు ఐదు రోజులుగా కలెక్టరేట్ ధర్నా చౌక్‌లో దీక్ష చేస్తున్నారు.జిల్లాలోని అశ్వారావుపేట మండలం రామన్నగూడెం ఆదివాసీలు దాదాపు 14 సంవత్సరాలుగా తమ సాగు భూమి కోసం పోరాడుతున్నారు. వారికి పట్టాలు (భూభారతి పట్టాలు సైతం) ఉన్నప్పటికీ, 500 ఎకరాలకు పైగా భూమిని ఫారెస్ట్ అధికారులు స్వాధీనం చేసుకోవడంతో సాగు చేసుకోలేని దుస్థితి ఏర్పడింది. అనేక పోరాటాలు చేసినా అధికారులు కేవలం తాత్కాలిక ఉపశమనాలు ఇస్తున్నారే తప్ప, శాశ్వత పరిష్కారం చూపడం లేదని ఆదివాసీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గతంలో భూమి అడిగినందుకు ఆదివాసీలపై కేసులు కూడా పెట్టడం జరిగిందని, అయితే అప్పటి ఐటీడీఏ పీఓ మరియు కలెక్టర్ల చొరవతో ఆ కేసులను తొలగించారని తెలిపారు.ఫారెస్ట్ అధికారులు సైతం రామన్నగూడెం భూమి తమ పరిధిలోనిది కాదని చెబుతున్నప్పటికీ, స్వాధీనం చేసుకున్న భూమి సీసీఎల్ఏ కిందకు వెళ్లిందని, దానిని తిరిగి తీసుకునేందుకు ప్రయత్నం చేస్తున్నామని అధికారులు గతంలో హామీ ఇచ్చారు. ఎప్పటికప్పుడు జాయింట్ సర్వే నిర్వహిస్తామని చెబుతున్నారే తప్ప, ఇప్పటివరకు జాయింట్ సర్వే నిర్వహించి తమ భూములను తమకు అప్పగించేందుకు అధికారులు కృషి చేయడం లేదని ఆదివాసీలు వాపోతున్నారు."చావో రేవో ఇక్కడే తేలాలి" అంటున్న ఆదివాసీలు:లంకలపల్లి పరిహారం విషయంలో కూడా తమను ఫారెస్ట్ ఆక్రమణదారులుగా చూపిస్తూ సగం పరిహారం ఇస్తామని చెప్పడంతో తాము నిరాకరించినట్లు తెలిపారు. "మా భూమి మాకే కావాలి, జాయింట్ సర్వే నిర్వహించి వెంటనే మా భూములను మాకు అప్పగించండి. లేదంటే మాకు చావే శరణ్యం" అంటూ ఆదివాసీలు పట్టుబడుతున్నారు. ఈసారి జాయింట్ సర్వే నిర్వహించి, పట్టాలు ఉన్న ప్రతి ఒక్కరికి న్యాయం జరిగే వరకు దీక్షలు విరమించేది లేదని వారు స్పష్టం చేశారు.పట్టాలు ఉన్నా న్యాయం జరగకపోవడం, ఆదివాసీల జిల్లాగా చెప్పుకునే భద్రాద్రి జిల్లాలో వారికి అన్నింటా అన్యాయమే జరుగుతోందని రామన్నగూడెం ఆదివాసీల గోడు తెలుపుతోంది. ఇప్పటికైనా అధికారులు వారి పని అయినా మా బతుకు పోరాటం వైపు ఒక్కసారైనా చూడాలని , తమ బతుకు కోసం ముసలి ముతక, చిన్నారులతో రాత్రింబవళ్లు పోరాటం చేస్తున్న ఈ ఆదివాసీలను పట్టించుకోవాలని, కోరుకుంటున్నారు



# దుర్గామాత మండపం వద్ద మహా అన్నదాన కార్యక్రమం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/షేక్ షాకీర్: హాలియా: సెప్టెంబర్:28 నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం హాలియాలోని దుర్గామాత మండపం వద్ద ఆదివారం ఈ కార్యక్రమానికి అన్నదాతగా కుక్కడాల చంద్రమౌళి జ్ఞాపకార్థం, ఆయన కుమారుడు కుక్కడాల సాయి ప్రకాష్ ముందుకు వచ్చారు.ఈ సందర్భంగా సాయి ప్రకాష్ మాట్లాడుతూ,"దేవి దుర్గామాత అనుగ్రహంతోనే అన్నీ సాఫల్యమవుతాయి. సమాజంలో ప్రతి ఒక్కరూ సద్వ్యవహారాలతో ముందుకు సాగాలన్నది అమ్మవారి ఆశీస్సు. ఇలాంటి మహోత్సవాల్లో పాల్గొని సేవ చేయడం పుణ్యఫలాన్నిస్తుంది" అని అన్నారు. అలాగే అమ్మవారిని శ్రద్ధగా ఆరాధించిన ప్రతి ఒక్కరికీ ఆత్మశాంతి, కుటుంబ సౌఖ్యం కలుగుతాయి. దసరా పర్వదినాలు ధర్మబద్ధమైన జీవనానికి మార్గదర్శనం చేస్తాయి. అమ్మవారి సేవలో భాగంకావడం ప్రతి ఒక్కరికి ఆధ్యాత్మిక తృప్తి ఇస్తుందని తెలిపారు.కార్యక్రమంలో కె.ఎస్ యూత్ సభ్యులు, భక్తులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని, అన్నప్రసాదాన్ని స్వీకరించారు.



# దేశభక్తి, హిందూ సంఘటన తోనే దేశ రక్షణ సాధ్యం

ప్రజా గొంతుక న్యూస్/ రాయికల్ రాయికల్ లో ఆర్ ఎస్ ఎస్ శత జయంతి ఉత్సవాలు రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ రాయికల్ నగర శాఖ, మహితాపూర్, భూపతిపూర్ గ్రామ శాఖల ఆధ్వర్యంలో శతజయంతి సందర్భంగా ఆదివారం ఘనంగా విజయదశమి ఉత్సవాలు నిర్వహించారు. విశేషంగా మహితాపూర్ 145 మంది గణవేషధారి స్వయం సేవకులతో గ్రామ వీదుల్లో పథసంచలనం నిర్వహించారు. ఈ సందర్భంగా రాయికల్ లో తెలంగాణ ప్రాంత సహవ్యవస్థా ప్రముఖ్ ఘంటా తిర్మల్ జీ, మహితాపూర్ లో జిల్లా కార్యవాహ్ గొల్కొండ నాగరాజు, భూపతిపూర్ లో గుంటుకుల రమేష్ లు మాట్లాడుతూ దేశభక్తి హిందూ సంఘటన తోనే దేశ రక్షణ సాధ్యం అవుతుందని, దేశంలో ప్రస్తుతం దైవ భక్తికి కొరత లేదని, దేశాన్ని కాపాడుకోవాలంటే దేశభక్తి అవసరమని అన్నారు. హిందువులందరు ఐక్యంగా ఉండి పార్టీలకు అతీతంగా సనాతన ధర్మ పరిరక్షణకు పాటుపడాలనీ, ఆర్.ఎస్.ఎస్ లేకుంటే ప్రస్తుతం మనము మన దేశమే లేదని, సంఘం దేశంలో ఎన్నో సేవా కార్య క్రమాలు చేస్తోందని అన్నారు. నేడు దేశంలో జరుగుచున్న లవ్ జిహాద్ లోనుండి మన ఆడపడుచులను రక్షించుకోవాల్సిన బాధ్యత ఉందని, అనాదిగా వస్తున్న మన కట్టు బొట్టు ఆచారా వ్యవహారాలను మన కుటుంబంలో ఆచరిస్తూ ఆచరింప జేయాలని అన్నారు. సంఘం నిత్య శాఖల ద్వారా జాతీయ భావాలు కలిగిన దేశభక్తులను తయారు చేస్తుందని, అటువంటి మహోన్నత జాతీయవాద వ్యక్తుల ద్వారా, దేశభక్తి కలిగిన పరిపాలకుల ద్వారా దేశం అతిపెద్ద మూడవ ఆర్థిక వ్యవస్థ కలిగిన దేశంగా నిర్మితమౌతుందనీ, విశ్వగురు స్థానం వైపు అడుగులు వేస్తుందని, దేశ పరమవైభవ స్థితి సాధనే ధ్యేయమని అన్నారు. ముఖ్యంగా కరోనా సమయంలో కార్యకర్తలు ఐసోలేషన్ సెంటర్లు ఏర్పాటు చేసి ఆహారం, మందులు పంపిణీ చేసి వేలాది ప్రాణాలను కాపాడారని గుర్తుచేశారు. వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న సంఘం పలు రకాల విభాగాలతో సేవా భావంతో ప్రజలలో దాతృత్వాన్ని పెంపొందిస్తోందని అన్నారు. దేశంలో సమాజ పరివర్తన అనేది వ్యక్తి పరివర్తన ద్వారానే సాధ్యమని, ఆ పరివర్తనకు "పంచ పరివర్తన' కీలకమని అన్నారు. స్వదేశీ, పర్యావరణ రక్షణ, కుటుంబ వ్యవస్థ బలోపేతం, సామాజిక సామరసత, పౌర విధుల ఆచరణ ఈ ఐదు అంశాలు సమాజ మార్పుకు పునాది రాళ్లు అవుతాయని చెప్పారు. అసురుల మీద దైవ శక్తి విజయం సాధించిన సందర్భమే విజయదశమి అని, చరిత్రలో ఎప్పుడైతే అధర్మం విస్తరిస్తుందో అప్పుడు మహానుభావులు అవతరిస్తారని, అదే క్రమంలో 1925 లో డాక్టర్ హెడ్గేవార్ ఆర్.ఎస్.ఎస్ స్థాపన చేసి దేశంలో ధర్మ ప్రతిష్టాపనకు నాంది పలికారని వివరించారు. అలాగే ఆర్.ఎస్.ఎస్ స్వయం సేవకులు సమా జాన్ని సంఘటితం చేసి 500 వందల ఏళ్ల పోరాటం తర్వాత అయోధ్యలో భవ్యమైన శ్రీరామ మందిరం నిర్మాణాన్ని సాధ్యంచేశారని, తిరుమల తిరుపతి పరిరక్షణ సమితి ద్వారా మత మార్పిడి ప్రయత్నాలను అడ్డుకున్నారని, కాశ్మీర్లో 370వ ఆర్టికల్ రద్దుకు దోహదం చేశారని ఆయన గుర్తు చేశారు. సేవా, సామాజిక, సాంస్కృతిక రంగాల్లో ఆర్.ఎస్.ఎస్ ప్రపంచంలోనే అతి పెద్ద స్వచ్ఛంద సంస్థ (ఎన్జీవో)గా నిలిచిందని చెప్పారు. మన పిల్లలకు చిన్నతనం నుండే మనం సాంస్కృతి సాంప్రదాయాలు నేర్పుతూ ఆచరింపజేయించాలనీ అన్నారు. రాయికల్ లో 351 మంది, మహితాపూర్ లో 315 మందిలో విశేషంగా మహిళలు 120 మంది, భూపతి పూర్ లో 75 మంది స్వయం సేవకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# దుర్గా మాతను దర్శించుకున్న నల్లగొండ పార్లమెంట్ సభ్యులు ....

కుందూరు రఘు వీర్ రెడ్డి ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ షేక్ షాకీర్: హాలియా: సెప్టెంబర్:28 నల్లగొండ జిల్లా: నాగార్జునసాగర్ నియోజకవర్గంహాలియా పట్టణంబస్టాండ్ ఆవరణ నందుఫ్రెండ్స్ యూత్(బస్టాండ్) ఆధ్వర్యంలో నిర్వహించినశ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగాఈరోజు దుర్గామాతను దర్శించుకుని,ప్రత్యేక పూజలు నిర్వహించిననల్లగొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి ఎంపీతో పాటు.శాసనమండలి సభ్యులు కేతావత్ శంకర్ నాయక్, హాలియా మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ కాకునూరి నారాయణ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి,దుర్గామాత ఉత్సవ కమిటీ చైర్మన్ చవ్వాకుల రాజు,కమిటీ సభ్యులు వడ్డే సతీష్ రెడ్డి, గడ్డం సోము,రావులపాటి ఎల్లయ్య,ఏలకంటి బాలకృష్ణ,నవీన్ చారి,సైదులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ మారుతి యూత్ ఆధ్వర్యంలో దుర్గా దేవికి సామూహిక కుంకుమార్చన.

(ప్రజాగొంతుక.రిపోర్టర్.బాలకృష్ణ) సెప్టెంబర్:28:: మద్దూరు న్యూస్:: శ్రీ దేవీ దసరా శరన్నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా మద్దూరు మండలం, గాగిళ్ళాపుర్ గ్రామం, శ్రీ మారుతి యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినటువంటి దుర్గామాత



అమ్మవారి మండపంలో, ఆదివారం నాడు సామూహిక కుంకుమార్చన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ ప్రత్యేక పూజ కార్యక్రమానికి గ్రామంలో మహిళలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా అమ్మవారి వద్ద కుంకుమార్చన పూజలను భక్తిశ్రద్ధలతో నిర్వహించి, తమ మాంగల్య బలం గట్టిగా ఉండాలని, కుటుంబ సభ్యులు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. అర్చకులు పానుగంటి తిరుపతయ్య మంత్రోచరణల నడుమ సాగిన సామూహిక కుంకుమార్చనతో చక్కని ఆధ్యాత్మిక వాతావరణం వెల్లి విరిసింది. భక్తులు అమ్మవారికి వివిధ రకాలుగా నైవేద్యాన్ని తీసుకువచ్చి భక్తిశ్రద్ధలతో సమర్పించారు. ఈ కార్యక్రమంలో బోయిని వరలక్ష్మి, బండి రుచిత, నారధాసు అక్షయ, గుడిసె స్వర్ణ, నారధాసు చందన, మరియు యూత్ కమిటీ సభ్యులు బత్తెపు అజయ్, బోయిని గణేష్, నారదాసు సాయికిరణ్, రాజు, సింగారపు రంజిత్, మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహించాలి

చౌటుప్పల్ : (ప్రజా గొంతుక న్యూస్) ప్రధాని నరేంద్ర మోడీ 126వ మంకీ బాత్ కార్యక్రమాన్ని చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో తిలకించడం జరిగింది. ప్రధాని నరేంద్ర మోడీ మాట్లాడుతూ స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహించాలని,అక్టోబర్ 2న ఖాదీ వస్త్రాలు కొనుగోలు చేయాలని, యువత దేశ సంఘటితం కోసం పనిచేయాలని ఉపన్యసించడం జరిగినది. ఈ కార్యక్రమం లో చౌటుప్పల మండల అధ్యక్షులు కైరంకొండ అశోక్, దూడల బిక్షం గౌడ్ కంచర్ల గోవర్ధన్ రెడ్డి గుజ్జుల సురేందర్ రెడ్డి ఉడుగు వెంకటేశం గౌడ్ ఉడుగు యాదయ్య గౌడ్ పోలోజు భాస్కర్ చారి బోయ సాధనందం తదితరులు పాల్గొన్నారు

## శ్రీ విజయ దుర్గాదేవి శరన్నవరాత్రి మహోత్సవాలు



ప్రజా గొంతుక న్యూస్ సెప్టెంబర్ 28 / కొత్తగూడెం: చుంచుపల్లి మండలం, త్రీ ఇంక్లైన్ (3 ఇంక్లైన్) ప్రాంతంలో శ్రీ బాల గణేష్ మహల్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ విజయ దుర్గాదేవి శరన్నవరాత్రి మహోత్సవాలు అత్యంత భక్తిశ్రద్ధలతో, వైభవంగా జరుగుతున్నాయి.మహోత్సవాలలో భాగంగా ఏడవ రోజు అమ్మవారికి విశేష పూజలు, హెూమాలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో భవాని దీక్షాపరులు, భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.ఈ సందర్భంగా పూజారి



మాట్లాడుతూ... అన్ని ఆరాధనలలోకెల్లా అమ్మవారి ఆరాధన అత్యంత గొప్పదని తెలిపారు. తల్లి ప్రధాన దైవము కనుక, లోకాలను ఏలే జగజ్జనని, ఆది పరాశక్తి అయిన దేవీ ఆరాధన ఎంతో శక్తివంతమైంది అన్నారు.ఆశ్వయుజమాస శుక్లపక్షం పాడ్యమి మొదలుకొని దశమి వరకు ఎవరైతే అమ్మవారిని ఒక్కో రోజు ఒక్కో అవతారంగా %-% కాళిక, దుర్గ, బాలా త్రిపుర సుందరి, అన్నపూర్ణాదేవి, మహాలక్ష్మి %-% వంటి రూపాలలో పూజిస్తారో, వారికి కోరుకున్న కోరికలు తీరుతాయని, సిరిసంపదలు మరియు భోగభాగ్యాలు కలుగుతాయని పూజారి భక్తులకు వివరించారు.కార్మిక ప్రాంతమైన 3 ఇంక్లైన్‌లో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ ఉత్సవాలను విజయవంతం చేసేందుకు కమిటీ సభ్యులు కృషి చేస్తున్నారు.

RNI:TGTEL/25/A1032

ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

సోమవారం29సెప్టెంబర్2025

# పెద్దమ్మ తల్లికి ప్రత్యేక పూజలు



చౌటుప్పల్ :(ప్రజా గొంతుక న్యూస్) చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగవరం దేవలమ్మ చెరువు కట్ట పైన ఉన్నటువంటి శ్రీ ఆది మహావిష్ణు దేవాలయంలో స్వామివారికి పెద్దమ్మ తల్లికి,దేవలమ్మ తల్లికి, గంగమ్మ తల్లికి ,పెద్దమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ముదిరాజ్ కుల సంఘం సభ్యులు,గత 15 రోజుల క్రితం చెరువు నుండి అలుగు పోయాలని శ్రీ ఆది మహావిష్ణు స్వామివారిని దేవలమ్మ తల్లిని పెద్దమ్మ తల్లి గంగమ్మ తల్లిని అదేవిధంగా బట్టు గూడెం మైసమ్మ తల్లికి ముధిరాజ్ సంఘం వారు మొక్కడం జరిగింది.మొక్కిన మొక్కులకు చెరువు నిండి చెరువు అలుగు పోసిన సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి అన్న ప్రసాదాలు పంపిణీ చేయడం జరిగినది.చెరువు నుండి అలుగు పోసిన సందర్భంగా ఈ ప్రాంతం యొక్క కరువు పోయిందని ఈ చెరువు నిలవడం వల్ల ప్రతి ఒక్కరికి జీవనాధారం అవుతుందని అన్నారు. అదేవిధంగా మత్స్య కార్మికులకు కూడా చేపలు పెంచుకునే అవకాశం కలిగిందని అందువల్ల చెరువు కట్ట పైన ఉన్నటువంటి దేవుళ్ళ అందరికీ మొక్కిన మొక్కులు చెల్లించి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పెద్దమ్మ తల్లి దేవాలయ ఛైర్మన్ జిన్నమోని రామకృష్ణ ,చేపల సంఘం అధ్యక్షులు గట్టు రామచంద్రం ,మాజీ అధ్యక్షులు గట్టు సుధాకర్ ,కానుగు జంగయ్య,పిట్టల రమాశంకర్, గట్టు బుచ్చయ్య,గట్టు ముత్తయ్య, చింతల నర్సింహా,కానుగు యాదయ్య,కానుగు సత్తయ్య,గట్టు శ్రీను,గట్టు సత్యనారాయణ,గట్టు మల్లేష్,కానుగు శ్రీను,గట్టు వెంకటేశం, గట్టు లింగస్వామి,గట్టు లక్ష్మినారాయణ,గట్టు లింగస్వామి గట్టు వీరేష్ గట్టు శేఖర్, గట్టు ఎల్లయ్య కానుగు రవి,చింతల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎల్మ కన్య గ్రామంలో తెలుగుదేశం పార్టీ జెండా ఆవిష్కరణ:



ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ.గట్టుప్పల మండల కేంద్రంలో వెల్మకన్నె గ్రామంలో టీడీపీ మండల పార్టీ ఆధ్వర్యంలో తెలుగుదేశం జాతీయ ప్రధాన కార్యదర్శి , షాద్నగర్ మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు టీడీపీ జెండాను ఆవిష్కరించారు.ఏర్పాటు చేసిన టీడీపీ సమావేశంలో వారు మాట్లాడుతూ టిడిపి బడుగు బలహీన వర్గాలకు చెందిన టిడిపి పార్టీ అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ట్రిబుల్ ఆర్ భూముల విషయంలో భూమి కోల్పోయిన రైతులకు భూమి కి భూమి లేదా ప్రభుత్వ భూమియైన ఇవ్వలని అలైన్మెంట్ మార్పు చేసి రైతులని ఇబ్బంది పెట్టడం సరికాదని రైతుల పక్షాన తెలుగుదేశం పార్టీ పోరాటం చేస్తుందన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి ఉన్నప్పుడే హైదరాబాద్ అభివృద్ధి తెలంగాణ అభివృద్ధి అన్ని విధాలా అభివృద్ధి జరిగిందని అన్నారు.ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజాస్వామ్య వాదిగా పేరొందిన గొప్ప వ్యక్తి అని అన్నారు.నల్గొండ పోరాటల గడ్డ గతంలో ఎన్టీఆర్ పోటీ చేసిన ప్రాంతమని అన్నారు . చంద్రబాబు నిర్ణయం మేరకు వచ్చే స్థానిక ఎన్నికల్లో పోటీ ఉంటుందన్నారు. తెలుగుదేశం పార్టీ బలోపేతమే లక్ష్యంగా నాయకులు కార్యకర్తలు కలిసి పని చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భువనగిరి పార్లమెంటు మాజీ అధ్యక్షుడు కుందారపు కృష్ణమాచారి, నియోజకవర్గ ఇంచార్జి బడుగు లక్ష్మయ్య, టీడీపీ రాష్ట నాయకులు గోసుకొండ వెంకటేశం, కొలను వేణుగోపాల్ రెడ్డి, చండూరు మండల అధ్యక్షులుఎండి షరీఫ్,మండల అధ్యక్షుడు గడ్డం, కృష్ణయ్య, ప్రధాన కార్యదర్శి ఎండి పాషా, గ్రామ శాఖ అధ్యక్షుడు కంపె శ్రీశైలం, పెట్టుగాళ్ల ఆంజయ్య, నాంపల్లి మండల అధ్యక్షురాలుపార్వతమ్మ , మర్రిగూడ మండల అధ్యక్షులు దోమల వెంకన్న, పుప్పాల యాదయ్య, పోలే మల్లయ్య, వరికుప్పల శ్రీనివాస్, బరిగల గణేష్,మురళీధర్, జయేందర్ ,చింతకాయల రాజు, సూరపల్లి నరసింహ, అన్ని మండలల అధ్యక్షులు,గ్రామశాఖ అధ్యక్షులు టీడీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# గౌడ సంఘం అధ్యక్షులుగా గుండ గంగాధర్

గొల్లపల్లి మండలం సెప్టెంబర్ 28 ప్రజా గొంతుక న్యూస్ జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలో గౌడ సంఘం అధ్యక్షులుగా గుండ గంగాధర్ గౌడ్ ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నిక అయ్యారు. కాగా గౌరవ అధ్యక్షులుగా గుండ సాయిలు గౌడ్, వైస్ ప్రెసిడెంట్ మునిగాల శేఖర్ గౌడ్,కోశాధికారి గుండ తిరుపతి గౌడ్, ప్రధాన కార్యదర్శి కొండ రామచంద్రం గౌడ్ కార్యదర్శి గడ్డం గంగాధర్ గౌడ్, పల్లె నారాయణ గౌడ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్షులుగా ఎన్నికైన గుండ గంగాధర్ గౌడ్ మాట్లాడుతూ... నా పైన నమ్మకంతో గత 7సంవత్సరాల నుండి గౌడ సంఘం అధ్యక్షుని పదవి బాధ్యతలు అప్పగిస్తున్న తోటి గౌడ సంఘం పెద్దలకు, సంఘ సభ్యులకు, యువతకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గౌడ సంఘం అభివృద్ధి, హక్కులకై కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రకటించిన రిజర్వేషన్లను మార్చాలి

తగరం సుభాష్ చంద్రబోస్ బహుజన్ సమాజ్ పార్టీ మునుగోడు అసెంబ్లీ ప్రెసిడెంట్చౌటుప్పల్ : (ప్రజా గొంతుక న్యూస్) స్థానిక సంస్థల ఎన్నికల గురించి, మునుగోడు నియోజకవర్గం లోని వివిధ మండలంలో, మరి ముక్యంగా చౌటుప్పల్ మండలంలో వివిధ గ్రామాలకు సంబంధించి వార్డు సభ్యుల రిజర్వేషన్ ఎంపిక విధానంలో అధికార నెపంతో కొంతమంది వ్యక్తుల సూచన మేరకు స్థానిక అధికార యంత్రాంగం తమ ఇస్తానుసరంగా వార్డు రిజర్వేషన్లు ప్రకటించింది,దీన్ని బహుజన్ సమాజ్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుంది.అధికారం లో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఎస్సి జనాభా ఉన్న వార్డులో బిసి జనాభా ఉన్న వార్డులో జనరల్ రిజర్వేషన్ పెట్టి స్థానిక సంస్థలాల్లో కూడా రెడ్డిలకు అధికారం ఉండాలని చేస్తుంది దీనిని గ్రామాలలో ఉన్న యువత ఓటర్లు అందరూ గమనించగలరు. ఇలా కాకుండా %ంఎ% జనాభా ఉన్న వార్డులో ఎస్సి రిజర్వేషన్, బిసి జనాభా ఉన్న వార్డులో బిసి రిజర్వేషన్ కేటాయించాలి. తక్షణమే మార్చాలి అని ఎంపీడీఓ అధికారులకు మీడియా ముఖంగా తెలియజేస్తున్నాం,ఇది చాలా నీచమైన చర్య దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు రాహుల్ గాంధీ ఓట్ల చోరీ జరిగిందని ప్రచారం చేస్తుంటే,మన తల్లి తెలంగాణ రాష్టంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్థానిక ఎన్నికల్లో సీట్ల చోరీ చేయడానికి కంకణం కట్టుకున్నాడు, కాబ్బటి ప్రజలారా మళ్ళీ మోసపోకండి తక్షణమే రాష్టంలో ఉన్న అధికార పార్టీ మరియు అధికారులు కూడా దీని గురించి ఇంకోసారి అలోచించి చర్చ జరపాలి బహుజన ప్రజల బ్రతుకులతో ఆడుకోవొద్దు అని నేను ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను డిమాండ్ చేస్తున్నాను.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎవరి జనాభా ఎంతో వారి వాటా అని ప్రగల్బాలు పలికిన మన ముఖ్యమంత్రి దీని మీద విశ్లేషించిన తర్వాత ముందుకు వెళ్ళాలి అని విజ్ఞప్తి చేస్తున్నాం.

# గ్రూప్ వన్ లో సత్తా చాటిన చెన్నూరు గ్రామ ఎస్సీ కాలనీ వాసి



ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు కల్లూరు మండల పరిధిలో గల చెన్నూరు గ్రామవాసి కంచెపోగు రాములు సుశీల దంపతుల కుమారుడు కంచె పోగు వంశీకృష్ణ గ్రూప్ వన్ లో సత్తా చాటి ఎంపీడీవో (మండల పరిషత్ అభివృద్ధి అధికారి)గా పోస్టు సాధించి గ్రామానికి గర్వకారణంగా నిలిచాడు. చెన్నూరు ఎస్సీ కాలనీకి చెందిన కంచెపోగు రాములు ఆటో డ్రైవర్ గా పని చేస్తూ అతని భార్య సుశీల వ్యవసాయ కూలీగా పని చేస్తూ తన కుమారుడిని ఎలాగైనా ఉన్నత చదువులు చదివించి ప్రభుత్వ అధికారిగా ఉంచి పేదలకు సహాయం చేయాలనే దృడ సంకల్పంతో తన కొడుకును చదివించారు. వారు పడ్డ కష్ట ఫలితాన్ని వృధాగా పోనివ్వకుండా వంశీకృష్ణ మొదటి నుండి చదువుల్లో ముందు ఉంటూ వచ్చాడు. వివరాలలోకి వెళితే వంశీకృష్ణ ఒకటి నుండి ఐదు వరకు తన ప్రాథమిక విద్యాభ్యాసాన్ని చెన్నూరు ప్రాథమిక పాఠశాల నందు అభ్యసించారు. తరువాత ఐదువ తరగతిలో గురుకుల పాఠశాల ఎంట్రన్స్ రాసి పాల్వంచ గురుకుల పాఠశాల నందు ఇంటర్మీడియట్ వరకు విద్యను అభ్యసించారు. తరువాత ఎంసెట్ ఎగ్జామ్ ద్వారా బీటెక్ ను తరువాత ఎంటెక్ ను పూర్తి చేసి పలు ఉద్యోగ ఎంట్రన్స్ ఎగ్జామ్స్ రాసి సఫలీకృతుడయ్యాడు. కానీ తన ఆశయం గ్రూప్ వన్ ఎగ్జామ్ లో ఎలాగైనా పోస్టు సాధించాలని నిరంతర కష్టంతో గ్రూపు వన్ ఎగ్జామ్ రాసి ఇటీవల ప్రకటించిన గ్రూప్ 1 ఎగ్జామ్ ఫలితాలలో ఎంపీడీవో గా సెలెక్ట్ అయి గౌరవ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకోవడం జరిగింది. ఇంత ఘనత సాధించి తన సొంత ఊరుకి మండలానికి జిల్లాకు గర్వకారణంగా నిలిచిన కంచె పోగు వంశీకృష్ణను తల్లిదండ్రులు బంధుమిత్రులు గ్రామస్తులు వివిధ పార్టీల నాయకులు వంశీకృష్ణ శ్రేయోభిలాషులు ఫ్రెండ్స్ తదితరులు అభినందించారు.

# జమ్మికుంట లో బతుకమ్మపూలసందడిరంగుల మయంగా మారిన జమ్మికుంట పట్టణం



ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట ప్రతినిధి/ రాజు సద్దుల బతుకమ్మ సందర్భంగా జమ్మికుంటలో తీరొక్క పువ్వులతో రంగురంగుల ఆకర్షింపజేసే పువ్వులకొనుగోళ్ల సందడి గ్రామాలలోని ప్రజలు అన్ని రకాల పూలు గునుగు పువ్వు తంగేడు పువ్వులనుపట్టణ పరిసరాలకు తీసుకు రావడంతో జమ్మికుంట పట్టణ ప్రాంగణ మంతా గాంధీ చౌరస్తా నుండి బస్టాండు రైల్వే స్టేషన్ వరకు జన ప్రవాహంగా మారింది సోమవారం బతుకమ్మ ఆఖరి రోజు కావడంతో తీరక పువ్వులకు ధరలు ఆకాశాన్ని అ%శీ%టాయిసద్దుల బతుకమ్మను ఘనంగా జరుపుకునే అందుకు ఆడపడుచులు సిద్ధమవుతున్నారు జమ్మికుంట పట్టణ ప్రాంతమంతా రంగురంగుల పువ్వులతో సందడిగా మారింది

# ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ మనసులో మాట



చౌటుప్పల్ : (ప్రజా గొంతుక న్యూస్) భారతీయ జనతా పార్టీ చౌటుప్పల మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో 28,29,32 ,39, 40, 51 ,53, 56 బూతులలో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 126 వ, ప్రాయోజిత కార్యక్రమం(మనసులో మాట) ఈ యొక్క కార్యక్రమంలో దేశ ప్రజలనుదేశించి నరేంద్ర మోడీ మాట్లాడారు ఈరోజు భారత స్వాతంత్ర సమరయోధుడు భగత్ సింగ్ పుట్టినరోజు అదేవిధంగా గాయని లతా మంగేష్కర్ జన్మదినం అని గుర్తు చేశారు. భగత్ సింగ్ ఆంగ్లేయులకు వారు వారి మిత్రబృందం బందీలుగా దొరికినప్పుడు మమ్మల్ని ఉరి తీయొద్దు కాల్చి చంపండి అని వారికి లేఖ రాశారు భగత్ సింగ్ ధైర్య సాహసలకు ఇదొక నిదర్శనం అదేవిధంగా లతా మంగేష్కర్ ఎన్నో జాతీయ గీతాలను ఆలపించి దేశ ప్రజలకు తన యొక్క గాంధార్వాన్ని వినిపించారు దుర్గామాత నవరాత్రులు ప్రతి భారతీయులు జరుపుకుంటున్నారు. సముద్రంలో 50 వేల కిలోమీటర్లు గాలి వేగంతో ప్రయాణించిన లెఫ్టినెంట్ కమాండర్ రూప, లెఫ్టినెంట్ కమాండర్ దిల్న, లను అభినందించారు. దేశ ప్రజలకు దసరా దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.ఆర్ఎస్ఎస్ 1925 స్థాపించి ఈ దసరాకు 100 సంవత్సరాలు పూర్తయితున్న సందర్భంగా ఆర్ఎస్ఎస్ ఎంతో అద్భుతమైనది అపూర్వమైనది అంతే ప్రేరణాత్మకమైనది నేటికీ వందేళ్ళ క్రితం రాష్ట్రీయ స్వయంసేవ సంఘం స్థాపించినప్పుడు దేశం శతాబ్దాల నాటి బానిసత్వపు సంఘాలలో బంధించబడి ఉంది శతాబ్దాలనాటి ఈ బానిసత్వం మన స్వాభిమానానికి ఆత్మవిశ్వాసానికి లోతైన గాయాన్ని చేసింది ప్రపంచంలోకెల్లా ప్రాచీన నాగరికత ముందు తన ఉనికిని తాను తెలుసుకోవాల్సిన ఆపద ఎదురైంది దేశ ప్రజలు అందువల్ల దేశ స్వాతంత్రంతో పాటుగా దేశం ఆలోచన బానిసత్వం నుంచి కూడా విముక్తిని పొందాల్సిన అవసరం కూడా ముఖ్యంగా మారింది ఇంతలో పరమ పూజ్యులైన డాక్టర్ హెడ్గేవర్ గారు ఈ విషయంలో ఆలోచన మొదలుపెట్టారు అని అన్నారు ఈ యొక్క కార్యక్రమంలో చౌటుప్పల పట్టణ అధ్యక్షురాలు కడారి కల్పన యాదవ్ మాన్ కి బాత్ చౌటుప్పల్ మున్సిపల్ కన్వీనర్ రమణగోని శంకరయ్య, సీనియర్ నాయకులు దూడల బిక్షం గౌడ్ గుజ్జుల సురేందర్ రెడ్డి ఊడుగు వెంకటేశం గౌడ్ కంచర్ల గోవర్ధన్ రెడ్డి ఉడుగు యాదయ్య గౌడ్ కడారి ఐలయ్య పర్నే శ్రీనివాస్ రెడ్డి కొండాపురం దుర్గయ్య తూర్పునూరి నరసింహ పర్నే శేఖర్ రెడ్డి జి.వెంకట్ రెడ్డి పి. అంజిరెడ్డి పి. మహేశ్వర్ రెడ్డి బూత్ అధ్యక్షులు బాతరాజు ప్రవీణ్ ఇటికాల దామోదర్ రెడ్డి పి.సంతోష్ రెడ్డి బి . లింగస్వామి బి. గణేష్ శివశంకర్ బత్తుల మహేష్ తదితరులు పాల్గొన్నారు



# (మునుగోడు నియోజకవర్గ కామ్రేడ్

## మాజీ శాసనసభ్యులు పల్ల వెంకట్ రెడ్డి):

పల్లెనుండి,ఢిల్లీకిచేరినపల్లా పయనం.ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ:భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మునుగోడు మాజీ శాసనసభ్యులు కామ్రేడ్ పల్లా వెంకటరెడ్డి చండీగఢ్ లో జరిగిన 25వ మహాసభల సందర్భంగా తెలంగాణ నల్గొండ జిల్లా దేవరకొండ మండలం పడమటి పల్లి నుండి ప్రారంభమై దేవరకొండ ఎంపీపీగా జిల్లా పార్టీ కార్యదర్శిగా మునుగోడు శాసనసభ్యులుగా రాష్ట్ర పార్టీ తో పాటు జాతీయ సమితి సభ్యులుగా ఉన్న పల్లవెంకట్రెడ్డి కి జాతీయమహాసభల్లో కార్యదర్శిగాఎన్నిక అయినా సందర్భంగా తెలంగాణ ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి చేల్లం పాండురంగారావు తిరుగండ్లపల్లి సిపిఐ నాయకులు ఎలిమినేటి కార్తీష్ రెడ్డి హైదరాబాద్లోని వారి నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలిపి పల్ల వెంకట్ రెడ్డి గారికి శుభాకాంక్షలు తెలిపారు సందర్భంగా చేల్లం పాండురంగారావు మాట్లాడుతూ పార్టీ నిర్మాణమే లక్ష్యంగా యువనాయకత్వాన్ని ప్రోత్సాహంగా నడిపేటువంటి నాయకుల పల్ల వెంకట్ రెడ్డి గారికి జాతీయ కార్యదర్శి రావడం దేవరకొండ నల్లగొండతో పాటు తెలంగాణ కార్మికకర్షకులకు అవకాశం గా ఆనందంగా భావించడం జరుగుతుందన్నారు.


# జన హృదయ నేతకు జన్మదినశుభాకాంక్షలు

ప్రజాగొంతుక (పాపన్నపేట సెప్టెంబర్ 28 )

జనహృదయనేత టి వై జె ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ తనుగుల జితేందర్ రావు సార్ గారికి హార్థిక జన్మదిన శుభాకాంక్షలు ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలనినిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని భవిష్యత్తులో మంచి హోదా లో ఉండి ప్రజలకు మరియు జర్నలిస్టులకు సేవ చేయాలని ఆ భగవంతున్ని కోరుకుంటూ,మరొక్కసారి జన్మదిన శుభాకాంక్షలు సార్

ఇట్లు

మీ ప్రియ శిష్యుడు ఎండి సద్దాం హుస్సేన్ పాపన్నపేట

ఎంఏ పొలిటికల్ సైన్స్ బిఈడి పి జి డి సి ఏ

RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ


# నల్ల శ్యామ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ స్మరణం





జగిత్యాల జిల్లా సెప్టెంబర్ 28 ప్రజా గొంతుక న్యూస్ జగిత్యాల జిల్లా కేంద్రంలో ఆదివారం ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్, హైదరాబాద్ కార్యవర్గసభ్యుడు, డిక్కి జిల్లా కోఆర్డినేటర్ నల్ల శ్యామ్ ఆధ్వర్యంలో డా. బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి గోస్కుల జలందర్, మాజీ జడ్పీటీసీ సభ్యులు, అధ్యక్షులు బిఆర్ఎస్ పార్టీ గొల్లపల్లి మండలం పూల మాలతో నివాళ్లు అర్పించి సేవలను స్మరించారు. అంబేద్కర్ దేశానికి అందించిన అమూల్యమైన సేవలు, సమానత్వం, న్యాయం సామాజిక సంస్కరణలో వారి ఆలోచనలు, ఆశయాలను, ఆదర్శల ద్వారా భవిష్యత్ తరాలు స్ఫూర్తి పొందటంతో పాటు స్మరించుకోవాలని ప్రతి ఆదివారం నిర్వహిస్తున్నామని నల్ల శ్యామ్ తెలిపారు. అంబేద్కర్ రాజ్యాంగం రాయకుంటే పీడిత వర్గాలు బానిసలుగా మిగిలిపోయేవారని అన్నారు. ఈ కార్యక్రమం ముఖ్య అతిథి జలందర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగంలో అంబేద్కర్ అనేక వివక్షలకు గురైనా మొక్కవోని సంకల్పంతో విద్య అనే ఆయుధం ద్వారా దేశానికి గొప్ప రాజ్యాంగం అందించారాని కొనియాడారు. ప్రస్తుత రోజుల్లో విదేశాల్లో చదువుకోవడానికి ఆర్థికంగా ఎంతో ఇబ్బంది పడుతున్న నేపథ్యంలో ఆనాటి కాలంలో లండన్ వెళ్లి బారిస్టర్ చదవడం ఆయన పట్టుదలకు సాక్షి గా ఉందన్నారు. కేవలం దళితుల రిజర్వేషన్స్ కాకుండా అందరికి అవకాశాలు కల్పించారు. ఆ విధంగా తాను గ్రామ స్థాయి పదవినుంచి జిల్లా పరిషత్ పదవి చేపట్టానని అన్నారు. నిన్న బీసీ రిజర్వేషన్స్ కూడా అంబేద్కర్ కల్పించిన అవకాశం అని అన్నారు. ఈ కార్యక్రమం నిర్వహించడం గొప్ప విషయం అని నల్ల శ్యామ్ ని అభినందించారు. ఈ కార్యక్రమంలో మద్దెల నారాయణ, కంటె అంజయ్య, తక్కళ్ల దేవయ్య ఎడిటర్ మట్టిపూలు, ఆనంతుల కాంతారావు ఎడిటర్ తెలంగాణ శక్తి, ద్యావర సంజీవరాజు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా ఉపాధ్యక్షులు,మేనేని రవీందర్ రావు మనం జిల్లా స్థాపర్ మరియు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి, కూర్మాచలం ఉమామహేష్ అడ్వకేట్, బొల్లం ప్రభాకర్, బొంకంటి రవి, దాసరి లచ్చయ్య, కడమండ వెంకటి, దాసండ్ల కమలాకర్, పాదం తిరుపతి భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి,నల్ల సురేష్, సిర్ర లచ్చయ్య, పల్లె జలందర్, మగ్రిపల్లి శ్రీనివాస్ విజన్ ఆంధ్ర జిల్లా స్థాపర్, చెవుల రవీందర్ గొల్లపల్లి మండల భారత రాష్ట్ర సమితి యూత్ అధ్యక్షులు, లక్కం సురేష్, నల్ల రవి, దువ్వశి రమేష్,తదితర అంబేద్కర్ వాదులు పాల్గొన్నారు.



# -శ్రీ శ్రీ కళావేదిక పట్టాభిషేకం మహోత్సవం...

-సాహితీ కిరీటి జాతీయం పురస్కారాల ప్రధానోత్సవం... -జోగులాంబ గద్వాల జిల్లా సెప్టెంబర్ 28 ( ప్రజా గొంతుక) హైదరాబాద్ లో బిర్లా ఆడిటోరియంలో ప్రపంచ తెలుగు, సంస్కృతీ సంస్థ శ్రీ శ్రీ కళావేదిక ఆధ్వర్యంలో 155వ సాహితీ పట్టా భిషేక మహోత్సవ కార్యక్రమంలో భాగంగా సాహిత్య సేవ చేసిన కవు లకు , రచయితలకు, కళాకారులకు సాహితీ కిరీటి పురస్కారాల ప్రదా నోత్సవ నిర్వహించడం జరిగింది. సాహిత్య సేవ చేస్తున్నందుకు అభినందిస్తూ, భవిష్యత్తులో కూడా తెలుగుభాష,సంస్కృతీ,కళలు,సాహిత్యం, భావితరాలకు వారస త్వంగా అందించాలని సాహితీ కిరీటి పురస్కారాని ఇవ్వడం జరిగింది మల్దకల్ గ్రామ నివాసి అధ్యాపకులు, కవి, సుంకరి బసవరాజప్ప, గారికి ఈ కార్యక్రమానికి శ్రీశ్రీ కళావేదిక సంస్థ సి.ఇ.ఓ కత్తిమండ ప్రతాప్ , ప్రత్యేక అతిథి తెలంగాణ రచయితల సంఘం అధ్యక్షుడిగా, కవి, విమర్శకులు డా, నాళేశ్వరం శంకర్, విమల సాహిత్య వేదిక అధ్యక్షుడు కవి, రచయిత జెల్డి విద్యాధర్, శ్రీనాథుడు వంశీయులు డా, కావూరు శ్రీనివాసశర్మ, శ్రీ శ్రీ కళావేదిక జాతీయ అధ్యక్షురాలు ఈశ్వరి భూషణం, కార్యవర్గ సభ్యులు, డా, సతీష్ ఎర్ర, గరిమెళ్ళ రాజేంద్రప్రసాద్, దేబా విజయ్ కుమార్ , వై కరుణాకర్ రావు, కవులు, రచయితలు, కళాకారుల పాల్గొన్నారు.

# బతుకమ్మ కోలాటాల మహిళలకు చీరల పంపిణీ: చిలువేరు సమ్మయ్య గౌడ్





మండల కేంద్రంలోని 3 గ్రామాలకు 100 మంది మహిళలకు చీరలు పంపిణీ చేసిన సమ్మి గౌడ్ ప్రజా గొంతుక/ కేసముద్రం/ సెప్టెంబర్ / 28 తెలంగాణ రాష్ట్ర పండుగ బతుకమ్మ పండుగను పురస్కరించుకొని కోలాటాలు వేయనున్న మహిళలకు సమ్మి గౌడ్ ఫౌండేషన్ తరపున ఫౌండేషన్ వ్యవస్థాపకులు,కాంగ్రెస్ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ చీరలను అందజేశారు..కేసముద్రం మండలంలోని, ఉప్పరపల్లి,అర్పణ పల్లి, అమీనాపురం గ్రామాలకు చెందిన100 మంది కోలాటం మహిళా సోదరీమణులకు ఎసల్ల సత్యనారాయణ, చాగంటి రాము,పబ్బతి సారంగం,మోడెం రాజుహరిణి,ఎర్రంశెట్టి అశోక్ ల ఆధ్వర్యంలో తమకు ఏకరూప చీరలు కావాలని మండల నాయకులు గోపా డివిజన్ అధ్యక్షులు సమ్మి గౌడ్ ఫౌండేషన్ అధినేత చిలువేరు సమ్మయ్య గౌడ్ ను అడుగగా ఆడబిడ్డలందరికీ అన్నలా అండగా ఉంటానని వారికి ఇచ్చిన మాటకు కట్టుబడి సద్దుల బతుకమ్మను పురస్కరించుకొని చీరలను అందజేశారు. ఈ సందర్భంగా సమ్మయ్య గౌడ్ మాట్లాడుతూ... ఆడబిడ్డలందరూ తనకు అక్క చెల్లెళ్ళు అని, వారిని తన తోబుట్టువులుగా భావించి అడగగానే చీరలను అందజేయడం తన బాధ్యతగా భావిస్తున్నానని,నా అనేవారికి ఏ విషయంలోనైనా తన సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని, ఆనందం లోనే కాదు ఆపదలో కూడా అండగా ఉంటానని తెలిపారు. ఈ సందర్భంగా కోలాటం మహిళలు మాట్లాడుతూ... అన్న మీ గొప్ప మనసుకు మీ ఔన్నత్యానికి మేము కృతజ్ఞతగా ఉంటామని, ఒక అన్నగా, ప్రతి కుటుంబానికి కొడుకులా మీరు మండల కేంద్రంలో అందిస్తున్న సేవలు మరువలేనివని, మీ ఆశయాలకు మేము ఎల్లవేళలా అండగా నిలుస్తామని తెలిపారు.. కార్యక్రమంలోలి ఎర్రంశెట్టి అశోక్, లక్కాకుల సత్యనారాయణ, ఎసల్ల సత్యనారాయణ,చాగంటి రాము, మోడెం రాజు, పబ్బతి సారంగపాణి, కట్టన్న,విజేందర్ గౌడ్,గంధసిరి వెంకట్,రాజా నాయక్ తదితరులు పాల్గొన్నారు..

# అగ్రవర్ణాలకు ఇచ్చిన 10 రిజర్వేషన్లు వెంటనే రద్దు చేయాలి



గొల్లపల్లి మండలం సెప్టెంబర్ 28 ప్రజా గొంతుక న్యూస్ గొల్లపెల్లి మండల కేంద్రంలో ఆదివారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర శాఖ కార్యదర్శి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై జీవో 9 విడుదల చేయడం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటున్నాం బీసీల పక్షపాతిగా అభివర్ణిస్తున్నాం బీసీ సంఘాల పోరాటం ఫలితమే ఈ రిజర్వేషన్ల ను సాధించుకోవడం జరిగినది. ఈ రిజర్వేషన్ లను ఎవరు వ్యతిరేకించిన తీవ్రమైన పరిణామాలు ఉంటాయని, హెచ్చరిస్తున్నాం రాజకీయ కోణంలో వీటిని చూడవద్దని అగ్రవర్ణాలు వ్యతిరేకించవద్దని మా జనాభా 60 శాతానికి పైగా ఉన్నది జనాభా ప్రాతిపదికపై మేమెంతో మాకంత అనే నినాదం మీద మా జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్,మరియు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కుల్కచర్ల శ్రీనివాస్, ముదిరాజ్ నాయకత్వంలో బీసీలు సంఘటితమై చేసిన పోరాటాల ఫలితంగా కుల గణన జరిగింది. దానికి అనుకూలంగా రాష్ట్ర ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్లు ప్రకటించడం జరిగినది దీనిని భరించలేని కొందరు అగ్రవర్ణాల వారు కోర్టుకు వెళ్లడం ఎన్నికలను ఆపాలనే దురుద్దేశంతో కొన్ని రాజకీయ పార్టీలు హైకోర్టులలో పిటీషన్లు వేసి బీసీల యొక్క హక్కులను కాలరసే ప్రయత్నం చేస్తున్నారు మా హక్కులను అడ్డుకునే వారిని సహించమని మా హక్కులను రక్షించుకొనడానికి ఎలాంటి పోరాటాలకైనా సిద్ధమని ఈ సందర్భంగా హెచ్చరించారు ఈ కార్యక్రమం రాష్ట్ర ప్రచార కార్యదర్శి ఓరగంటి భార్గవరాం, గొల్లపెల్లి మండల అధ్యక్షులు బంగుడపు తిరుపతి, జిల్లా కార్యదర్శి కాళ్ళ రాజయ్య, ఎలివేణి,గంగయ్య, నాగపురి,మహేష్,ఓరగంటి సంతోష్, తదితరులు పాల్గొన్నారు



# షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం

ప్రజా గొంతుక న్యూస్, చిన్నంబావి, సెప్టెంబర్ 28:చిన్నంబావి మండల కేంద్రంలోని లక్ష్మీపల్లి గ్రామానికి చెందిన మేకల శైలజ మేకల శేఖర్ యాదవ్ ఇల్లు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా ఇల్లు పూర్తిగా దగ్ధమైంది. ఆదివారం ఉదయం 7 గంటల సమయంలో గ్రామానికి చెందిన మేకల శైలజ, మేకల శేఖర్ యాదవ్ (భరత్ రిపోర్టర్) చెందిన ఇంటిలో మంటలు చెలరేగాయి. ఇంట్లో ఎవరూ లేని సమయంలో మంటలు వ్యాపించి బీరువాలో ఉన్న దుస్తులు, ఫర్నిచర్, గృహోపకరణాలు, తినుబండారాలు పూర్తిగా కాలి బూడిదయ్యాయి. గ్రామస్థులు గమనించి నీటితో మంటలను చల్లార్చి మరింత విస్తరించకుండా మంటలను ఆర్పేశారు అయినప్పటికీ ఇల్లు పూర్తిగా బూడిద కావడంతో కుటుంబం కట్టుబట్టలతో బయటపడింది. ఈ ఘటనపై స్పందించిన మేకల శేఖర్ యాదవ్ మాట్లాడుతూ, ఉదయం 6 గంటలకు దుర్గామాత పూజా కార్యక్రమానికి హోమం చేయడానికి మా దంపతులు వెళ్లడ%శీ% జరిగిందన్నారు, అదే సమయంలో ఇంటి వద్ద షార్ట్ సర్క్యూట్ కారణంగా ప్రమాదం చోటు చేసుకుందని తెలిపారు. అలాగే బిజెపి నాయకులు బాధిత కుటుంబాన్ని పరామర్శించారు బీజేపీ వనపర్తి జిల్లా నాయకులు డి. నారాయణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయ్యగారి ప్రభాకర్ రెడ్డి, ఓబీసీ మోర్చా అధికార ప్రతినిధి బి. శ్రీశైలం, జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దిరాజు జిల్లా ప్రధాన కార్యదర్శి శేఖర్ కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా వారు ప్రభుత్వమే కాకుండా పార్టీ తరఫున కూడా సహాయాన్ని అందించేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. గ్రామస్థులు బాధిత కుటుంబానికి ప్రభుత్వం తక్షణ సాయం అందించాలని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలోబిజెపి వనపర్తి జిల్లా డి నారాయణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయ్యగారి ప్రభాకర్ రెడ్డి బి శ్రీశైలం ఓబీసీ మోర్చా అధికార ప్రతినిధి రాష్ట్ర పెద్దిరాజు జిల్లా ప్రధాన కార్యదర్శి గ్రామస్తులు తదితరులు ఉన్నారు



# విజయదశమి శుభాకాంక్షలు సంది మల్లారెడ్డి

జగిత్యాల జిల్లా సెప్టెంబర్ 27 ప్రజా గొంతుక న్యూస్ చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా జరుపుకునే విజయదశమి పండగ మన అందరి జీవితాల్లో సుఖ సంతోషాలను నింపాలని కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు సంధి మల్లారెడ్డి ఆకాంక్షించారు. దసరా పండుగ సందర్భంగా మండల ప్రజలకు, ప్రజాప్రతినిధులకు, అధికారులకు బుధవారం రోజున ఒక ప్రకటనలో శుభాకాంక్షలు తెలిపారు. మహిషాసురుని వధించిన విజయానికి గుర్తుగా జరుపుకునే విజయదశమి పండుగ మనందరికీ ఆనందాన్ని అందించాలని కోరారు దుర్గమ్మతల్లి ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.

# ఓదెల, కాల్వ శ్రీరాంపూర్ మండలాలకు బ్లాక్ స్థాయి క్రీడా పోటీలు..

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం

మై భారత్ పెద్దపల్లి మరియు మల్లికార్జున యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఓదెల సంయుక్త ఆధ్వర్యంలో సెప్టెంబర్ 30, అక్టోబర్ 1 తేదీల్లో పొత్కపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బ్లాక్ స్థాయి క్రీడా పోటీలు నిర్వహించబడనున్నాయి. ఈ పోటీల్లో ఓదెల, కాల్వ, శ్రీరాంపూర్ మండలాలకు చెందిన యువకులు పాల్గొననున్నారు. రెండు రోజుల పాటు వాలీబాల్, కబడ్డీ, 400 మీటర్ల పరుగుపందెం, షాట్‌పుట్, షటిల్, చెస్ వంటి క్రీడా పోటీలు జరుగనున్నాయని జిల్లా యువజన అధికారి ఎం. వెంకట రాంబాబు తెలిపారు. నిర్వాహకులు మహేష్ మాట్లాడుతూ 15 నుండి 29 ఏళ్ల వయస్సు గల యువకులు ఈ పోటీల్లో పాల్గొనవచ్చని చెప్పారు. పాల్గొనదలచిన క్రీడాకారులు సెప్టెంబర్ 29 సాయంత్రం 5 గంటలలోపు రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. వివరాలకు ??7993604489, 8374947501 నంబర్లను సంప్రదించవచ్చు.

6

RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు | చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

సోమవారం29సెప్టెంబర్2025

# భగత్‌సింగ్‌ను యువత ఆదర్శంగా తీసుకోవాలి!! “డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ నాయకులు.”

(ప్రజాగొంతుక.రిపోర్టర్.బాలకృష్ణ) సెప్టెంబర్:28:: సిద్దిపేట న్యూస్::భగత్‌సింగ్‌ను యువత ఆదర్శంగా తీసుకోవాలని డి.టి.ఎఫ్ నాయకులు అన్నారు. భారత స్వతంత్ర సమరయోధుడు అలుపెరుగని పోరాట యోధుడు భగత్ సింగ్ జయంతి సందర్భంగా, ఆదివారం సిద్దిపేట జిల్లా కేంద్రంలో ఉన్న భగత్ సింగ్ విగ్రహానికి సిద్దిపేట జిల్లా శాఖ ఆధ్వర్యంలో, జిల్లా ఉపాధ్యక్షుడు బాకీ చంద్రభాను జిల్లా కార్యదర్శులు దేవర మల్లయ్య, ఎనగందుల మనీష్ కుమార్, సీనియర్ నాయకులు సత్తయ్య, దివాకర్ లు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు, స్వేచ్ఛ స్వాతంత్ర్యం కోసం అతి చిన్న వయసులోనే ఉరి తాడును ముద్దాడి, ఇంక్విలాబ్ జిందాబాద్ అనే నినాదంతో యువతల్లో ఉద్యమ స్ఫూర్తిని నింపిన నేత, 12 ఏళ్లకే తుపాకులు నాటి, చనిపోయే చివరి దశలో నన్ను తుపాకులతో కాల్చి చంపండి ఎందుకంటే నన్ను ఉరితాడు ఎక్కిస్తే నా భరత భూమిని ముట్టుకోలేను అని చెప్పిన యోధుడు షాహిద్ భగత్ సింగ్ అని అన్నారు. ఈ స్వతంత్ర సమరయోధుని జయంతి సందర్బంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా అన్ని విద్యా సంస్థల్లో సెమినార్లు నిర్వహించాలని అన్నారు. దీనివల్ల భగత్ సింగ్ యొక్క ఆలోచన విధానం పోరాటపటిమని ప్రతి విద్యార్థి, యువకులు తెలుసుకొని భవిష్యత్తులో ప్రజలు ఎదుర్కొనే సమస్యల పరిష్కారం కోసం పోరాడాలని అన్నారు. భగత్ సింగ్ గారి జీవితాన్ని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు.





# భోగభాగ్యాలు కోరుతూ భక్తితో బోనాలు సమర్పణ

ప్రజా గొంతుక న్యూస్/ రాయికల్ దేవీ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా రాయికల్ మండలంలోని చింతలూరు గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఆదివారం బోనాల వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక వేణు గోపాల స్వామి ఆలయం నుండి దుర్గమ్మ మంటపం వరకు మహిళలు బోనాలు ఎత్తుకుని ఊరేగింపుగా తరలివచ్చారు భోగభాగ్యాలు చేకూరాలని కోరుతూ భక్తి శ్రద్ధలతో బోనాలు అమ్మ వారికి సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామపురోహితులు చెరుకు మహేశ్వర శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు. బోనాలు సమర్పించిన భక్తులకూ దేవి నవరాత్రోత్సవాల్లో పాల్గొన్న ప్రజలందరకూ జగన్మాత దుర్గమ్మ శుభాశీస్సులు అందుతాయని తెలిపారు. బోనాల సందర్భంగా చిన్నారులు హంస, హరిప్రియ,భవ్యశ్రీ శాస్త్ర లు దుర్గమ్మ కాళికా వేషధారణలు చేసి భక్తులకు కనువిందు చేశారు ఈ పూజ కార్యక్రమంలో భవానీ దీక్ష స్వాములు కదుర్ల మహేందర్ కదుర్ల రాజం, కదుర్ల రవి, మహిళలు తదితరులు పాల్గొన్నారు



# దుర్గామాత కృప ప్రజలందరిపై ఎల్ల వేళలా ఉండాలి : ఎమ్మెల్యే గాంధీ

శేరిలింగంపల్లి ప్రతినిధి, సెప్టెంబర్ 28 (ప్రజాగొంతుక) : దసరా పర్వదినం పురస్కరించుకుని శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా చందానగర్ డివిజన్ పరిధిలోని పీజేఆర్ ఎనక్లేవ్, జవహర్ నగర్ కాలనీ, కొండాపూర్ డివిజన్ పరిధిలోని గోల్డెన్ తులిప్ కాలనీలో కార్పొరేటర్లు జగదీశ్వర్ గౌడ్, నార్నె శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు శ్రీ రఘునాథ్ రెడ్డి అమ్మవారి పూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ముఖ్యఅతిథిగా పాల్గొని అమ్మవారి ఆశీర్వాదం తీసుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. దేవి శరన్నవరాత్రి వేడుకలను ప్రజలందరూ భక్తి శ్రద్ధలతో నిర్వహించుకోవాలని, అమ్మవారి ఆశీస్సులతో శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, శాంతి సౌభాగ్యలతో జీవించాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఓ వెంకటేష్, కాజా, పాత్రికేయులు మల్లేష్, నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు భక్తులు పాల్గొన్నారు.

# కనగర్తి గ్రామంలో మహిళా భవనం, అభివృద్ధి పథకాలకు శంకుస్థాపన...

– ఎమ్మెల్యే విజయ రమణారావు ఓదెల మండలం కనగర్తి గ్రామంలో ఆదివారం పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ?24.30 లక్షల రూపాయల నిధులతో నిర్మించబోయే మహిళా సమాఖ్య భవనం సహా పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళల అభ్యున్నతి కోసం సమాఖ్య భవనాల నిర్మాణం జరుగుతోందని తెలిపారు. తాను ఎమ్మెల్యేగా ఎన్నికైనప్పటి నుండి కనగర్తి గ్రామంలోనే రూ.1.03 కోట్ల రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రెండు లక్షల రూపాయల రుణమాఫీ, తిరిగి రుణ సదుపాయం, రూ.500లకు గ్యాస్ సిలిండర్, ఉచిత కరెంటు, ఆర్టీసీ బస్సు సౌకర్యం, రేషన్ కార్డుల ద్వారా సన్నబియ్యం పంపిణీ, ఆరోగ్యశ్రీలో రూ.10 లక్షల వైద్య సదుపాయం, వడ్ల కొనుగోళ్లు కటింగులు లేకుండా, సన్నవడ్లకు బోనస్, ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు వంటి అనేక పథకాలు ప్రజలకు అందుతున్నాయని వివరించారు. సంవత్సరన్నర కాలంలోనే ఇన్ని సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని ఎమ్మెల్యే తెలిపారు. గ్రామాల్లో రోడ్లు, డ్రైనేజీలు, రవాణా వంటి మౌలిక వసతులను విస్తృతంగా అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. తాను రోజుకు 24 గంటల్లో 18 గంటలు ప్రజల కోసం పనిచేస్తున్నానని గుర్తుంచుకోవాలని కోరారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి అభివృద్ధి, సంక్షేమ పథకాలను ముందుకు తీసుకెళ్లాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, మాజీ ప్రజాప్రతినిధులు, మండల కాంగ్రెస్ నాయకులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి, అల్ల సుమన్ రెడ్డి, చికట్ల మండేయ్య, గోపు నారాయణ రెడ్డి, ఆకుల మహేందర్, కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మహిళలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.





# -గద్వాల జిల్లా కేంద్రంలో నల్లకుంట శివాలయం గుడి పునర్నిర్మాణం...

– దాతలు చందా సహాయ సహకారాలు అందించాలని ఆలయ కమిటీ వారు కోరారు

జోగులాంబ గద్వాల జిల్లా సెప్టెంబర్ 28( ప్రజా గొంతుక) జిల్లా కేంద్రంలో నల్లకుంట శివాలయ %శీ%రాతి కటకంతో కొనసాగుతున్నది ఇట్టి నిర్మాణం కొరకు చందా రాసిన దాతలు.చందా రాసిన దాత సద్దలో నిపల్లి టీచర్ కే.కృష్ణ య్య, 20,016/–రూపాయలు స్వామి చందా రాశారు. వారి కుటుంబ సభ్యులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తూ.. ఆ శివుని కృప ఈ కుటుంబానికి ఎల్లవేళలా ఉండాలని ఆ భగవంతున్ని మనస్ఫూర్తిగా కోరుచు నల్లకుంట శివాలయ కమిటీ సభ్యులు. నేడు విరాళా సేకరణలను పాల్గొన్న కమిటీ సభ్యులు. కమిటీ చైర్మన్ పులిపాటి వెంకటేష్,కమిటీ ప్రధాన కార్యదర్శి బొట్టు సుధాకర్,కమిటీ కోశాధికారి శాసనూరు నాగరాజ్ శెట్టి,కమిటీ ఉపాధ్యక్షులు వెంకట్రాములు, టీచర్ గుమ్మడం, గోపాల్,కటికే బాలాజీ విరాళా సేకరణలో పాల్గొన్న కమిటీ సభ్యులు. భక్తులకు విజ్ఞ ప్తి నల్లకుంట శివాలయం గుడి నిర్మాణ ము రాతి కటకంతో కొనసాగుతున్నది ఇట్టి నిర్మాణంలో భాగస్తులు కాదలచిన భక్తులు విరాలు ఇవ్వదలచిన భక్తులు కమిటీ సభ్యులకు తెలియజేస్తే మీ ఇంటికి వచ్చి స్వీకరిస్తాం ఈ గుడి పూర్తిగా రాతికట కంతో నిర్మాణం కొనసాగుతున్నది కాబట్టి ఈ నిర్మాణంలో మీ వంతు సహాయ సహకారాలు అందజేయాలని అన్నారు.



# లింగంపల్లి రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ విజయదశమి ఉత్సవం

శేరిలింగంపల్లి ప్రతినిధి, సెప్టెంబర్ 28 (ప్రజాగొంతుక) : రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (%=ూూ%) విజయదశమి ఉత్సవం లింగంపల్లి నగర లోని గుల్మొహర్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డా.కెఎస్ఎన్ నిఖిలేశ్ ముఖ్య అతిథిగా, హెచ్.మోహన్ కుమార్ ముఖ్య వక్తగా పాల్గొన్నారు. అనేక మంది రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ స్వయం సేవకులు పూర్ణ గణవేష్ ధరించి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శక్తిని ఆరాధిస్తూ ఆయుధ పూజ చేయటం జరిగింది. భరతమాతను ఆరాధిస్తూ ఏకాత్మతా స్తోత్రం అందరూ కలిసి పఠించటం జరిగింది. ప్రేరణాదాయకమైన అమృతవచనం, శత వసంతాలు జరుపుకున్న సంఘ గీతాన్ని ఆలపించారు. వక్త మాట్లాడుతూ “అధర్మంపై ధర్మం యొక్క విజయం విజయదశమి. 1925 వ సంవత్సరం విజయదశమి రోజు ప్రారంభించబడ్డ రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ అనేక అవరోధాలను అధిగమించి, ఎన్నో విజయాలను సాధించి ఈ 2025 వ సంవత్సరం విజయదశమికి 100 సంవత్సరాలు పూర్తి చేసుకుంది. దేశ విభజన సమయంలో పాకిస్తాన్ లోని హిందువులు భారతదేశానికి చేరుకోవటంలో సహాయం చెయ్యటం, దేశ సంస్కృతికి చిహ్నమైన రామజన్మభూమి ఆలయ నిర్మాణం, కన్యాకుమారిలో వివేకానంద స్మారక నిర్మాణం, ప్రకృతి విపత్తులైన దివిసీమ ఉప్పెన, కరోనా సమయాలలో ప్రజలకు అండగా ఉండటం, వ్యక్తి నిర్మాణం ద్వారా ప్రజలలో దేశభక్తిని పెంచటం వంటివి %=ూూ% విజయాలలో కొన్ని. ప్రజలు విలువలతో కూడిన జీవనాన్ని సాగించాలని పంచపరివర్తన్ పేరుతో పౌర విధులు, కుటుంబ ప్రబోధన, సామాజిక సమరసత, స్వదేశీ మరియు పర్యావరణ పరిరక్షణ అనే అంశాలను పాటించాలని రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ నిర్దేశించింది.” అన్నారు.






# నడుస్తున్నది డిజిటల్ మీడియా ప్రవాహం

జమ్మికుంటలో ( డబ్ల్యూ జే ఐ ) జర్నలిస్టుల సంఘసమావేశం ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట ప్రతినిధి/ రాజుమారుతున్న కాలానికి అనుగుణంగా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా చెందిన గ్రామీణ ప్రాంత విలేకరులు అప్డేట్ కావాలని వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా (%ఔజీ×%) జమ్మికుంట మండల అధ్యక్షులు అంబాల ప్రభాకర్ కోరారు..ఆదివారం జమ్మికుంట ఆర్ట్ గ్యాలరీలో సంఘ సమావేశం జరిగింది సభ్యులను ఉద్దేశించి ప్రసంగిస్తూ డిజిటల్ మీడియా ప్రవాహంలో ప్రధాన స్రవంతి ప్రధాన న్యూస్ ఛానల్ కొట్టుకుపోతున్నాయని ఈ సందర్భంలో వృత్తి నైపుణ్యాలను పెంపొందించుకోవడానికి ప్రతి ఒక్క గ్రామీణ జర్నలిస్టులు పాటుపడాలని ఆయన కోరారు..దీనికోసం ప్రెస్ అకాడమీ సౌజన్యంతో %ఔజీ×% శిక్షణ తరగతులను నిర్వహిస్తుందని ఆయన అన్నారు సంఘ సభ్యులు గురు తరమైన బాధ్యతలు కలిగి ఉండాలనీ అస్సాంగాకిక కార్యకలాపాలకు పాల్పడితే ఉపెక్షించపోమని ఇతర యూనియన్లలో కూడా కొనసాగుతామంటే భావ్యం కాదని అన్నారు.. %ఔజీ×% ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణ మాట్లాడుతూ..ఇటీవల కుమార్ యాదవ్ పట్ల ప్రజాప్రతినిధి ప్రవర్తించిన విధానాన్ని తీవ్రంగా ఖండించారు.. తాను డబ్ల్యూ జే ఐ నుండి వెళ్ళిపోతున్నట్టుగా వస్తున్న పుకార్లు ఎవరు నమ్మవద్దని ఆయన కోరారు డబ్ల్యూ జే ఐ పటిష్టత కోసం తాను అహర్నిశలు కృషి చేస్తాను అని హామీ ఇచ్చారు.. ఇంకా ఈ కార్యక్రమంలో.. పలువురు జర్నలిస్టులు ప్రసంగించారు ఇటీవల తనకు జరిగిన సంఘటన గురించి జర్నలిస్టు కుమార్ యాదవ్ వివరించారు..

# బతుకమ్మ ఎత్తిన నగర మేయర్.

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి యువకిశోర్ రామచంద్రపురం సెప్టెంబర్ 28,నిన్న సాయంత్రం హైదరాబాద్ లో ఉన్న జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో జిహెచ్ఎంసి సిబ్బంది ఏర్పాటు చేసిన బతుకమ్మ వేడుకలలో భాగంగా నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి,డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత రెడ్డి,స్టాండింగ్ కమిటీ సభ్యులు,సహచర కార్పొరేటర్లు,జిహెచ్ఎంసి సిబ్బంది తో కలిసి పాల్గొన్న రామచంద్రపురం కార్పొరేటర్,జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు బూరుగడ్డ పుష్పనగేష్ తదితరులు ఈ బతుకమ్మ వేడుకల్లో పాల్గొని బతుకమ్మ ఆడి సంతోషంగా బతుకమ్మలను నిమజ్జనం నిర్వహించి ఒకరికి ఒకరు దసరా శుభాకాంక్షలు తెలుపు కున్నారు .







# అమెరికాలో ఘనంగా జరుపుకున్న బతుకమ్మ సంబరాలు

కుటుంబమంతా సంతోషంగా పాల్గొని, తెలంగాణ సాంప్రదాయానికి గౌరవంషాద్ నగర్, సెప్టెంబర్ 28 (ప్రజా గొంతుక):అమెరికాలో కూడా తెలంగాణ బతుకమ్మ సాంప్రదాయానికి నెరవేరు రీతిలో ఘన వేడుకలు జరగడం గమనార్హం. కొట్ట మున్నయ్యగౌడ్ ఫ్యామిలీ అమెరికాలో బతుకమ్మ సంబరాలను అంగరంగ వైభవంగా నిర్వహించింది. దసరా పండుగ సందర్భంలో కుటుంబంలోని మహిళలు, ఆడపడుచులు సద్దల బతుకమ్మతో నాట్యం, పాటలు, వృత్తి, మ్యూజిక్‌లతో రంగుల పండుగను ప్రపంచానికి చాటారు.సాంప్రదాయానికి ప్రతీక:తెలంగాణ సాంప్రదాయం ప్రకారం, బతుకమ్మ అనేది ‘బతుకు’ (జీవితం) మరియు ‘అమ్మ’ (దేవత)కి అంకితమైన పండుగ. ఈ ఉత్సవంలో సాంప్రదాయ పూవులతో మలచిన బతుకమ్మలను మహిళలు సద్దలుగా ఏర్పాటు చేసి, ఆలయాల చుట్టూ, గ్రామ పరిసరాల్లో నాట్యంతో, పాటలతో జరుపుకుంటారు. ఇది కుటుంబ సామరస్యాన్ని, మహిళా శక్తిని, సాంప్రదాయ కట్టుబాటును ప్రతిబింబిస్తుంది.కుట్రా ఫ్యామిలీ వ్యాఖ్యలు కొట్ర. మున్నయ్య గౌడ్,ఫ్యామిలీ సభ్యులు మాట్లాడుతూ “ఏ దేశంలో ఉన్నా, మన భారతీయ సంప్రదాయాలను కొనసాగించడం గొప్పది. బతుకమ్మ, దసరా వంటి పండుగలను అంగరంగ వైభవంగా జరుపుకోవడం ఎంతో సంతోషాన్ని ఇస్తుంది. పిల్లలు, యువతలో సాంప్రదాయాల పరిరక్షణకు ఇది గొప్ప అవకాశం” అని అన్నారు.ఈ ఘన సంబరాలు తెలంగాణ సంప్రదాయాల మహత్తును ప్రపంచానికి చాటిన ఒక ఉదాహరణగా నిలిచాయి.





## ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ హృదయ దినోత్సవం

శేరిలింగంపల్లి ప్రతినిధి, సెప్టెంబర్ 28 (ప్రజాగొంతుక) : ప్రపంచ హృదయ దినోత్సవ (వరల్డ్ హార్ట్ డే) సందర్భంగా సిటిజన్ హాస్పిటల్ సౌజన్యంతో ఆదివారం శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ అధ్వర్యంలో అవగాహనా కార్యక్రమం హుడా ట్రేడ్ సెంటర్ సీనియర్స్ సిటిజన్ భవన్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిటిజన్ హాస్పిటల్ డాక్టర్ పాతూరి అవినాష్ (కార్డియాలజిస్టు) హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజురోజుకు గుండెజబ్బులు,గుండెపోటుతో ప్రపంచ వ్యాప్తంగా కోటి డెబ్బై లక్షల మంది మరణిస్తున్నారని అన్నారు. ఇది మొత్తం ప్రపంచ మరణాలలో 31 శాతం మంది ఈవిధమైన గుండె సంబంధిత మరణాలుగా నమోదవుతున్నాయని తెలిపారు. దీనివల్ల ప్రాణనష్టంతో పాటు ఆర్థికనష్టం కూడా జరుగుతూ ఉందని అన్నారు. నష్ట నివారణకై ప్రపంచ ఆరోగ్యసంస్థ మరియు వరల్డ్ హార్ట్ ఫెడరేషన్ వారు ఈ విధమైన గుండె సంబంధిత జబ్బులపై ప్రజలలో సంపూర్ణమైన అవగాహన కలిగించేందుకు ప్రతి సంవత్సరం ఒక నినాదంతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ సంవత్సరం నినాదం హృదయాన్ని ఉపయోగించండి – హృదయాన్ని తెలుసుకో '. ఈ వ్యాధి రావడానికి గల కారణాలు పొగాకు మరియు పొగాకు ఉత్పత్తులు వాడటం వలన, ఆల్కహాల్, మాదక ద్రవ్యాల వినియోగము వలన, కొలెస్ట్రాల్ అధికంగా ఉన్న ఆహార పదార్థాలను తినడం వలన, తగినంత శారీరకశ్రమ లేకపోవడం వలన, మానసిక వత్తిడుల వలన, అధిక రక్తపోటు వలన, కిడ్నీ మరియు దంత వ్యాధుల వలన మొదలగు వాటివలన గుండె జబ్బులు వస్తాయి" అని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఆదిత్ సీనియర్స్ సిటిజెన్ వెల్ఫేయిర్ అసోసియేషన్ నాయకులు ప్రొఫెసర్ జయంత్ కుమార్, జి నరసింహారావు, వేణుమోహన్ రావు, పాండురంగయ్య, కాశీ విశ్వనాథ్, వి.యాదయ్య మరియు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు అమ్మయ్య చౌదరి, కొక్కుల జనార్ధన్, పాలం శ్రీను, శివరామకృష్ణ, విష్ణు ప్రసాద్, ప్రేమ్ సింగ్ హాస్పటల్ ప్రతినిధి జాకీర్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.



## దుర్గాదేవి అమ్మవారిని దర్శించుకున్న కార్పొరేటర్ రాగంనాగేందర్‌యాదవ్

శేరిలింగంపల్లి ప్రతినిధి, సెప్టెంబర్ 28 (ప్రజాగొంతుక) : శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శేరిలింగంపల్లి డివిజన్ లోని ఆదర్శ్ నగర్ లో, చందానగర్ డివిజన్ లోని శివాజీ నగర్ మరియు పలు కాలనీలలో ఆయా ఉత్సవ కమిటీ వారు ఏర్పాటు చేసిన శ్రీ దుర్గా మాత అమ్మవారిని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొని చండీ హోమం లో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నసమారాధన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు వడ్డించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మిరియాల రాఘవ రావు, డివిజన్ గౌరవ అధ్యక్షులు వీరేశం గౌడ్, మాజీ కౌన్సిలర్ సోమదాస్, సీనియర్ నాయకులు సత్యనారాయణ రెడ్డి, కే రాంచందర్, సాయి భక్తులు తదితరులు పాల్గొన్నారు.





## మహాచండి దుర్గామాత అమ్మవారి పూజా కార్యక్రమంలో.. పాల్గొన్న బూర్గుల నవీన్ కుమార్

బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు బూర్గుల నవీన్ కుమార్ (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 28:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం పెద్దపులి నాగారం గ్రామంలో... చెవిటి కావేరి రాఘవేందర్, దంపతులు చెవిటి బాలమణి అల్లుడు కూతురు అంబేద్కర్ కాలనీలోని దుర్గామాత అమ్మవారి వద్ద పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు బూర్గుల నవీన్ కుమార్ పాల్గొనడం జరిగింది మరియు తోట్ల నరసింహ, గొల్లూరు శ్రీశైలం, తోట్ల శ్రీకాంత్, గాజులపల్లి రాజు, తోట్ల సిద్ధులు, శ్రీహరి, మహేందర్, దార సిద్దు, మరియు అంబేద్కర్ కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది



## గీత కార్మిక సంఘం నూతన అధ్యక్షులు బుర్ర స్వామి

చౌటుప్పల్: (ప్రజా గొంతుక న్యూస్) చౌటుప్పల్ మండలం దండు మల్కాపురం గ్రామ గీత పారిశ్రామిక సంఘం నూతన అధ్యక్షులుగా బుర్ర స్వామి ఎన్నిక అయ్యారు. ఈ యొక్క కార్యక్రమం గౌడ పారిశ్రామిక సంఘం మండల ఉపాధ్యక్షులు సందగాళ్ల శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో ఎన్నుకోవడం జరిగింది. ఉపాధ్యక్షులు గోపి ఐలయ్యగౌడ్ ,ప్రధాన కార్యదర్శి తంతన పల్లి కిషన్ గౌడ్ కోశాడికారి బుర్ర ముత్యాలు గౌడ్ ఎన్నిక కావడం జరిగింది. డైరెక్టర్లు మునుకుంట్ల కిషన్ గౌడ్,కలగోని అశోక్ గౌడ్,కొయ్యడ సుధాకర్ గౌడ్,సుంకరి సర్యానారాయణ గౌడ్,మునుకుంట్ల ప్రభాకర్ లను ఎన్నుకున్నారు.,ఈ కార్యక్రమంలో కంత మహేశ్వర స్వామి టెంపుల్ ఛైర్మన్ శ్రీధర్ గౌడ్ గిర్కటి నిరంజన్ గౌడ్ మునుకుంట్ల నరసింహ పబ్బు శ్రీనివాస్ గౌడ్,సుంకరి రమేష్ గౌడ్,మరియు గౌడ్ కులస్తులు పాల్గొన్నారు.



## శ్రీ మహా చండీ దేవి గా భక్తులకు దర్శనం ఇచ్చిన సంతోషి మాత

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం ఏడవరోజు సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ సంతోషిమాత దేవాలయంలో శ్రీ సంతోషి మాత అమ్మవారు శ్రీ మహా చండీ దేవిగా భక్తులకు దర్శనమిచ్చింది. ఈ సందర్భంగా దేవాలయ అర్చకులు బట్టారం వంశీకృష్ణ శర్మ చండీ మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భవాని దీక్ష ధారణ భక్తులకు పూజలతో పాటు చండీ హోమం,శ్రీ లక్ష్మీ గణపతి హోమం,నవ గ్రహ హోమం,రుద్ర హోమం నిర్వహించారు. శ్రీ చండీ మాత అలంకార భక్తులకు సామూహికంగా కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించారు. తెల్లవారుజామునే అమ్మవారి సన్నిధిలో గల శ్రీ చక్ర యంత్రానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నవరాత్రుల భాగంగా బ్రాహ్మణ ముత్తైదువకు సుహాసిని పూజ నిర్వహించారు. మహిళలు సామూహికంగా సౌందర్యలహరి శివానందలహరి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ సంతోషిమాత దేవాలయం అధ్యక్ష కార్యదర్శులు నూక వెంకటేశం గుప్త బ్రాహ్మణపల్లి మురళీధర్ ఉప కోశాధికారి కొత్త మల్లికార్జున్ ఉపాధ్యక్షులు నరేంద్రుని విద్యాసాగర్ రావు, బేలిదే అశోకు, పబ్బా ప్రకాశరావు,దేవరశెట్టి సోమయ్య, బ్రాహ్మణపల్లి సంతోష్ కుమార్, దేవర శెట్టి శ్రీకాంత్ అలంకరణ భక్తులు రాచర్ల వెంకటేశ్వరరావు, ఓరుగంటి శ్రీనివాసు,మద్ది హైమావతి, అడ్డగూడూరు శ్రీనివాస్ ,కమిటీ సభ్యులు నూక ముత్యాలమ్మ, బ్రాహ్మణపల్లి నాగమణి, కక్కిరేణి పద్మ, కర్నాటి సూర్యకళ భక్తులు కనకరత్నం,సంధ్య, అశోక లక్ష్మి ,ప్రభావతి, ప్రేమలత,లావణ్య,శ్రీదేవి, లక్ష్మీ ప్రసన్న, నాగలక్ష్మి, ఉష,అశోక్ మిశ్రా, రాఘవాచార్యులు, వంశీకృష్ణ శర్మ దేవాలయం మేనేజర్ బచ్చు పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.



## హన్మంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు

కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 28 ( ప్రజా గొంతుక )తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై దుందిగల్ మున్సిపాలిటీ బౌరంపేట్ బిఆర్ఎస్ 19 వార్డ్ ప్రెసిడెంట్ సోమరాజు, బీజేపీ పార్టీ నుండి సుమారు 100 మంది కార్యకర్తలు ఆదివారం ఎస్సీ సెల్ కన్వీనర్ సాల్మన్ రాజు, బాలరాజ్, కమలమ్మ, వెంకటష్, రాజు ల ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి సమక్షంలో పార్టీ కండువా కప్పుకొని పార్టీలో చేరారు. ఈ సందర్భంగా హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ.... ప్రజా సంక్షేమమే ప్రభుత్వం లక్ష్యమని అన్నారు. ఆదేవింధంగా ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారం ఆరు గ్యారెంటీలను ప్రభుత్వం అమలు చేస్తూ వస్తుందని తెలిపారు. ప్రతి తెల్ల కార్డుదారునికి సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని గుర్తు చేశారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రేషన్ కార్డుల పంపిణీ ఏ ప్రభుత్వం చేయని పనిని ప్రజా ప్రభుత్వం పేద ప్రజలకు అందించడం జరుగుతుందన్నారు. కాలనీ సంక్షేమ అభివృద్ధి లో తాను ఎల్లప్పుడు ముందు ఉంటానని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో బహదూర్ పల్లి మాజీ సర్పంచ్ మైసీగారి శ్రీనివాస్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోల్ల సంజీవ రెడ్డి , 126 డివిజన్ అధ్యక్షులు గణేష్ తదితరులు పాల్గొన్నారు.



## విశేషవస్త్రఅలంకరతోకాత్యాయనిదేవిగాదర్శన, మిచ్చినగాయత్రిఅమ్మవారు.

ఆర్యవైశ్యసంఘంసభ్యులు.ప్రజా గొంతుక ప్రతినిధి ఎద్దుల దేవేందర్ రెడ్డి జోగులాంబ గద్వాల జిల్లా. జోగులాంబగద్వాలజిల్లావడ్డేపల్లిమండలకేంద్రమైనశాంతినగర్,లోనిశ్రీవాసవికన్యకాపరమేశ్వరి దేవాలయంలోఆర్యవైశ్యసంఘంఅధ్యక్షులు,రావూరిసురేష్,కుమార్,శెట్టిఆధ్వర్యంలోఆర్యవైశ్యమహిళసోదరీమణులు విశ్వా వసు నామ సంవత్సరదేవీశరన్నవరాత్రిఉత్సవాలలోభాగంగా(ఏడవ)రోజుగాయత్రి దేవి అమ్మవారిని144 చీరలతో,విశేషవస్త్ర,అలంకరణతోశ్రీకాత్యాయనియనిదేవిగాఘనంగాఅలంకరించడంజరిగింది .ప్రాతఃకాలంనుండే,పూజారి వినయ్ కౌశల్ శర్మ చేతులమీదుగా, అమ్మ వారికి అభిషేకాలు, కుంకుమార్చనలు,హోమాలు జరిపించారు. అలాగేసాయంత్రంసమయంలోఆర్యవైశ్యసోదరీమణులందరూసాంస్కృతికకార్యక్రమాలలోభాగంగాకూచిపూడివేదకళా నిలయం కర్నూలు నుండివచ్చిన,వారిచే కూచిపూడినృత్యరూపకంఘనంగానిర్వహించారు. పూజానంతరంపూజారికౌశల్,శర్మచేతులమీదుగా మహా మంగళహారతి ఇచ్చిభక్తులకుతీర్థ,ప్రసాదవితరణలుచేసిఅనంతరం,అన్నదానకార్యక్రమంఘనంగానిర్వహించారు. ఈ కార్యక్రమంలోఆర్యవైశ్యసోదరీమణులుతదితరులుపెద్దఎత్తునపాల్గొన్నారు.

## ప్రకృతి సృష్టిని కాపాడేది కనకదుర్గమ్మే

పాబండ రామలింగేశ్వర అమ్మవారి సన్నిధిలో ఘనంగా హోమం. దేవి నవరాత్రులలో అమ్మ యొక్క గొప్పతనం విశిష్టత గురించి భాస్కర యోగిచే సత్సంగం. ఆధ్యాత్మికవేత డాక్టర్ భాస్కర్ యోగి. కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా పాంబండ రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో అమ్మవారి సన్నిధిలో భవాని దీక్ష చేపట్టిన ఘనపూర్ రాఘవేందర్ గౌడ్,హరికృష్ణ, సాయికిరణ్,రవి,ముకుంద, మహేందర్,రాముల



ఆధ్వర్యంలో ఘనంగా చండీ హోమం నిర్వహించారు. అనంతరం దేవి నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా భవాని భక్తులను ఉద్దేశించి ప్రముఖ ఆధ్యాత్మికవేత్త డాక్టర్ భాస్కరయోగి వారిచే సత్సంగం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధాన వక్త డాక్టర్ భాస్కరా యోగి మాట్లాడుతూ ఈ ప్రపంచాన్ని సృష్టిని కాపాడే అమ్మలగన్న అమ్మ కనకదుర్గమ్మ అన్నారు. మనం భక్తితో ఈ నవరాత్రులు ఉపవాస దీక్షలు చేసినవారికి తప్పకుండా మంచి జరుగుతుంది. ప్రపంచ మానవాళికి అందరికీ దైవ స్వరూపిణి అమ్మవారు తొమ్మిది అవతారాల్లో ఒక్కొక్క అవతారంలో ఉంటుందని తెలిపారు. అన్నపూర్ణ దేవిగా,లక్ష్మీ దేవతగా,గాయత్రీ దేవతగా,లలిత, త్రిపుర,సుందరి దేవి దేవతగా, చాముండేశ్వరి దేవతగా,బాల త్రిపుర సుందరి దేవత ఎన్నో అవతారాలు ఎత్తి ప్రపంచ మానవాళికి సుభిక్షంగా ఉన్నామంటేనే ఈ అమ్మ అలాంటి అమ్మని అందరూ పూజిస్తే తప్పకుండా మంచి జరుగుతుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు వలసిన భీంరెడ్డి,పాంబండ బాలయ్య,చైర్మన్ కోట్ల మహిపాల్ రెడ్డి,పరిగి నియోజకవర్గం పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఘనపూర్ రాఘవేందర్ గౌడ్, కుల్కచర్ల మండల శాఖ అధ్యక్షులు బిజెపి జిల్లా నాయకులు నాయకులు చంద్రలింగం,శ్రీశైలం, మల్లేష్,బాలైడ్డి,భవాని దీక్ష దారీలు పరిగి బాహర్ పెట్ మరియు శివారెడ్డిపల్లి,పిరంపల్లి,,కామన్పల్లి, కుల్కచర్ల,ఘనపూర్ స్వాములందరు పాల్గొన్నారు.

## అచ్చంపేట జనగర్జన సభకు భారీ తరలింపు

మాడ్గుల, వివిధ గ్రామాల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఘనంగా చేరికప్రజా గొంతుక. కల్వకుర్తి నాగర్ కర్నూల్ జిల్లా, అచ్చంపేట:ఆదివారం నాడు బిఆర్ఎస్ ఆధ్వర్యంలో అచ్చంపేటలో నిర్వహించిన జనగర్జన మహా సభకు మాడ్గుల మండలం సహా పరిసర గ్రామాల నుంచి బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఈ సభకు బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు మాజీ



మంత్రి హాజరు కావనున్నట్లు నాయకులు పేర్కొన్నారు. మాడ్గుల మండల నుంచి భారీ తరలింపు. మాడ్గుల మండలం నల్లవారి పల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు పెద్ద సంఖ్యలో సభకు చేరిక అయ్యారు. అచ్చంపేటకు చేరిన ప్రధాన నాయకులు మారపాకుల వెంకట్ నారాయణ, దార్ల కిష్టయ్య, బొడ్డుపల్లి సత్యానారాయణ, యం కొండల్ గౌడ్, బి. జగదీశ్, కాలే. నాగరాజు తదితరులు ఘనంగా సభకు హాజరయ్యారు. ఈ ఘన తరలింపుతో, అచ్చంపేట లో జరగనున్న జనగర్జన మహా సభకు మంచి జోష్ ను సృష్టించింది, సభలో పాల్గొనే ప్రతి ఒక్కరికి ఉత్సాహం కలిగించింది.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
సోమవారం29సెప్టెంబర్2025

## దుర్గామాతకు ప్రత్యేక పూజలు



వలిగొండ ప్రజా గొంతుక వలిగొండ మండల పరిధిలోని వేములకొండ గ్రామంలో గ్రామ మాజీ సర్పంచ్ ఆకుల వెంకన్న సతీసమేతంగా ఆదివారం దుర్గామాతకు ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో అంబటి వరమ్మ ఏక స్వామి తదితరులు పూజలో పాల్గొన్నారు

## ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానం..



కుల్కచర్ల ఎస్ఐ.రమేష్ కుమార్.కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం మండలంలోని ముజాహిద్పూర్ గ్రామంలో కుల్కచర్ల ఎస్ఐ.రమేష్ కుమార్ గ్రామస్తులకు సీసీ కెమెరాలపై అవగాహనా సదస్సు నిర్వహించినారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలో జరుగుతున్న దొంగతనాలు,మత్తుపదార్థాలకు అలవాటు పడి యువత చేస్తున్న అరాచకాలు,దోపిడీల నుంచి భద్రత లభిస్తుందని సూచించారు. ముఖ్యంగా గ్రామంలో ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని పేర్కొన్నారు.మండలంలో ఇది పెద్ద గ్రామమని గ్రామస్తులు ప్రతి ఒక్కరు సీసీ కెమెరా నిగలో ఉండాలని అన్నారు.యువకులు చెడు మార్గంలో నడవద్దని గ్రామానికి చరిత్ర ఉందని అన్నారు.సీసీ కెమెరాల ఏర్పాటులో గ్రామస్తులు అందరూ పాల్గొని మీ యొక్క సహాయ సహకారాలు అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బిఎస్ ఆంజనేయులు ముదిరాజ్, వివిధ పార్టీల ముఖ్య నాయకులు,గ్రామస్తులు, యువకులు,పాల్గొన్నారు.

## 45 సంవత్సరాల తర్వాత అలుగు పారడంతో గ్రామస్తులు సంబరాలు



చిన్న గోల్కొండ లో.. గ్రామస్తుల సంబరాలు (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 28:) చిన్న గోల్కొండ చెరువు నిండుకుండలా మారి.. అలుగు పారడంతో.. గ్రామస్తులలో సందడి మొదలైంది. 45 సంవత్సరాల తర్వాత చెరువు పూర్తిగా నిండి అలుగు పారడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ.. టపాకాసులు పేల్చి స్వీట్లు పంపిణీ చేశారు.. గ్రామస్తులు మాట్లాడుతూ.. ఎప్పుడు లేని విధంగా.. ఎన్ని వర్షాలు వచ్చినా ఈ యొక్క చెరువు ఎప్పుడు కూడా నిండ లేదు అంటూ.. ఇప్పుడు 45 సంవత్సరాల తర్వాత చెరువు నిండుకుండ లాగా మారిపోయి అలుగు పారడం పట్ల సంతోషకరంగా ఉందని గ్రామస్తులు తెలియజేయడం జరిగింది

## పువ్వులను పూజించడం తెలంగాణ గొప్ప సంస్కృతి



ప్రజాగొంతుక (పాపన్నపేట సెప్టెంబర్ 28) మండల కేంద్రమైన పాపన్నపేటలో అట్లా బతుకమ్మ సందర్భంగా వాడవాడలా ఆవరణలో అంగరంగ వైభవంగా బతుకమ్మ సంబరాలు నిర్వహించబడ్డాయి. ఆట పాటలు, కోలాటాలతో బతుకమ్మ వేడుకలు అంబరాన్నంటాయి.బతుకమ్మ పండుగ తెలంగాణ ఆత్మీయతను ప్రతిబింబించే పండుగ అని, ఇలాంటి వేడుకలు సాంప్రదాయ విలువలను కాపాడటమే కాకుండా కుటుంబ బంధాలను మరింత బలపరుస్తాయని స్థానిక మహిళలు అన్నారు. ఎక్కడైనా దేవుళ్లకు పూలు పెట్టి పూజిస్తాం కానీ పువ్వులనే దేవతగా పూజించే సాంప్రదాయం తెలంగాణలో మాత్రమే ఉందని పేర్కొన్నారు.బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతికి చారిత్రాత్మక చిహ్నమని, ప్రపంచవ్యాప్తంగా ఈ సంస్కృతి ప్రాచుర్యం పొందుతున్నదని స్థానిక మహిళలు తెలిపారు. చిన్న పెద్ద అందరితో కలిసి బతుకమ్మ ఆడటం ఎంతో ఆనందంగా ఉందని, స్థానిక మహిళలు పండుగ వాతావరణాన్ని పంచుకోవడం గర్వకారణమని స్థానిక మహిళలు అన్నారు, బతుకమ్మ తదనంతరం రంగురంగుల పూలతో బతుకమ్మలను అలంకరించి, పాటలు పాడుతూ ఉత్సాహంగా పాల్గొన్నారు.




## అధికారులు ఎక్కడ?. పట్టించుకునేనాధుడేలేడా?

మధ్యలో నుంచి మురికి కాలువ (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 27:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని పెద్దపులి నాగారం గ్రామంలో.... గత కొన్ని రోజుల నుండి.. బస్ స్టాప్ దగ్గర ఉన్నటువంటి మెయిన్ చివరస్తలో.. గుంతల మయంగా మారిపోయిన రోడ్డు పట్టించుకోని అధికారులు చూసి చూడనట్టుగా గ్రామ పెద్దలు.. వాహనదారులు ఇబ్బందులు పడుతున్న వైన్యం ఒకవైపు దర్గా మరోవైపు రామ మందిరం ఏర్పాటుకు సిద్ధమవుతున్న సందర్భంలోనే మధ్యలో నుండి మురికి కాలువ పెద్ద ఎత్తున రోజు చివరస్త లోకి చేరడం.. వలన అక్కడి నుంచి ఎక్కడికైనా వెళ్లే ప్రయాణికులకు దుర్వాసన పెద్ద ఎత్తున వస్తున్న సందర్భం.. ఈ మార్గం నుండి మహేశ్వరం డిపో కి బస్సులు వెళ్లడం మరియు ఇదే మార్గం నుండి శంషాబాద్ నుండి.. హైదరాబాద్ కి మెన్ రహదారిగా.. ఉన్న రోడ్డు అధికారులు.. ఇక్కడి నుండే వెళ్లినప్పటికీ కూడా ఎలాంటి చలనం లేకుండా ఏ ఒక్కరూ దృష్టి పెట్టడం లేదని గ్రామస్తులు వాపోతున్నారు దయచేసి ఇకనైనా అధికారులు వెంటనే స్పందించి గ్రామస్తులకు ఈ యొక్క దుర్వాసన నుంచి మరియు రోడ్ మార్గం ఏదైతే ఉందో గుంతలుగా మారిపోయిన రోడ్డుని బాగు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు



## దుర్గామాతను దర్శించుకున్న నాయకులు

కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 28 ( ప్రజా గొంతుక )కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132-జీడిమెట్ల డివిజన్, ఎమ్ ఎన్ రెడ్డి, ఫేస్ వన్ లో కాలనీ వాసులు రాఘవేంద్ర కాలనీ వాసులు ఏర్పాటుచేసిన దుర్గామాత దేవీనవరాత్రుల ఉత్సవాలకు ఆదివారం మహాచండీ దేవి (అమ్మవారి అలంకరణ) భక్తులకు దర్శనమిచ్చారు.నిర్వాహకుల ఆహ్వానం మేరకు అమ్మవారి ని దర్శించుకున్ని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం అన్నదానం కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు మాట్లాడుతూ... ఎనిమిదో రోజు దేవి నవరాత్రులు, ఎంతోఘనంగా జరుపుకోవడం ఆనందం గా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్ ఎన్ రెడ్డి, కాలనీ వాసులు సిహెచ్ రజిని, ఉమా, పద్మ, వల్లి, అండాలమ్మ, భాగ్యలక్ష్మి, సిహెచ్ బాలచందర్, ఎస్ ఎల్లా గౌడ్, శ్రీకాంత్ రెడ్డి,జి వెంకటేష్. రాఘవేంద్ర కాలనీ ప్రెసిడెంట్ నారాయణ, సెక్రెటరీ ఉమాపతి, సతీష్, శ్రీకాంత్. ఉద్యమకారులు సంపత్ మాధవ రెడ్డి, గుమ్మడి మధుసూదన్ రాజు, నరేందర్రెడ్డి, కుంట సిద్ధిరాములు, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.




## ఫార్చ్యూన్ 500 కంపెనీలు భారత్ ఫ్యూచర్ సిటీనుంచి కార్యకలాపాలు ప్రారంభించనున్నాయి

ముఖ్యమంత్రి ప్రకటన: తెలంగాణలో ఆర్థిక, పారిశ్రామిక అభివృద్ధి పథకాలు వేగవంతంషాద్ నగర్. సెప్టెంబర్ 28(ప్రజా గొంతుక)రంగారెడ్డి జిల్లా, మీర్ఖాన్పేట ప్రభుత్వం ప్రణాళిక ప్రకారం ప్రపంచంలోని ఫార్చ్యూన్ 500 కంపెనీలు భారత్ ఫ్యూచర్ సిటీ నుంచి కార్యకలాపాలను నిర్వహించేందుకు సన్నాహాలు చేపట్టింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు, ప్రస్తుతం ఫార్చ్యూన్ 500 కంపెనీలలో 85 కంపెనీలు హైదరాబాద్లో తమ కార్యాలయాలను ప్రారంభించాయని, భవిష్యత్తులో మిగతా కంపెనీలన్నీ భారత్ ఫ్యూచర్ సిటీలో స్థాపించబడతాయని చెప్పారు. ఫ్యూచర్ సిటీని అగ్రశ్రేణి నగరంగా తీర్చిదిద్దే ప్రణాళికలో ప్రభుత్వ చర్యలు కీలకంగా ఉంటాయని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.భవన నిర్మాణానికి శంకుస్థాపన ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భారత్ ఫ్యూచర్ సిటీ ప్రాజెక్టులో భాగంగా ఫ్యూచర్ సిటీ డెవలప్మెంట్ అథారిటీ భవన నిర్మాణానికి ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, సలహాదారు వే. నరేందర్ రెడ్డి, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.కాంగ్రెస్ పార్టీ నేతల అభిప్రాయం శంషాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శేఖర్ యాదవ్ విలేకరులకు చెప్పారు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత తెలంగాణలో ప్రజలకు నేరుగా లాభం జరుగుతుంది. రాష్ట్ర అభివృద్ధి పథకాల్లో రాష్ట్రం వేగంగా ముందుకు పోతుంది" అని అన్నారు.



## నరేంద్రమోదీ మాన్ కీ బాత్ కార్యక్రమం

కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం రాంనగర్ గ్రామంలో భారత ప్రధాని నరేంద్రమోదీ యొక్క మాన్ కీ బాత్ 126వ ఎపిసోడ్ ని రాంనగర్ బూత్ 130 అధ్యక్షులు పి.నరేష్ స్వగృహంలో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి బీజేపీ మండల అధ్యక్షులు గుడాల వెంకటేష్, బీజేపీ సీనియర్ నాయకులు చంద్రలింగం,బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి పోమాల నరేష్, ఎంపీటీసీల కో కన్వీనర్ గాదె మల్లేష్,బీజేపీ నాయకులు శ్రీశైలం, ప్రశాంత్,బూత్ ఉపాధ్యక్షుడు పి ఆంజనేయులు,బిజెపి రామ్ నగర్ సీనియర్ నాయకుడు పోలేమోని వెంకటయ్య,కార్యకర్తలు భీమయ్య, రమేష్,హనుమంతు,శివకుమార్, తిరుపతి,తదితరులు పాల్గొన్నారు.

## హలో ఆదివాసి చలో భద్రాచలం





వెంకటాపురం సెప్టెంబర్ (28) ప్రజా గొంతుకు న్యూస్ రిపోర్టర్ సతీష్ : ములుగు జిల్లా, వెంకటాపురం, వాజేడు,మండలాల నుండి ఆదివారం భద్రాచలం బహిరంగ సభకు వందలాది ఆదివాసీలు భారీగా తరలివెళ్లారు. ఆదివాసి సంఘాలు, ఉద్యోగ సంఘాలు, గ్రామాల వారీగా వాహనాలను సమకూర్చుకొని ఆదివాసీలు భద్రాచలంకు చేరుకున్నారు. ముందుగా వెంకటాపురం మండల కేంద్రంలోని కొమరం భీం విగ్రహం వద్ద సమావేశమైన ఆదివాసీలు, అనంతరం వాహన శ్రేణులన్నీ కలిసి నినాదాలతో తిరిగారు. జై జై ఆదివాసీ... జై ఆదివాసీ", "లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలి, "హలో ఆదివాసీ... చలో భద్రాచలం" అంటూ నినాదాలు గుప్పిస్తూ పెద్ద సంఖ్యలో సభకు బయలుదేరారు.

## జమ్మికుంట ఉపాధ్యాయుల ఆర్థిక సహాయం




ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట ప్రతినిధి/ రాజు జమ్మికుంట: జమ్మికుంట మండలం బిజిగిరి షరీఫ్ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులగా పనిచేస్తున్న సోమనగేష్ అనే ఉపాధ్యాయులు ఈ మధ్యకాలములో అనారోగ్యముతో మృతి చెందగా జమ్మికుంట మండలములోని ఉపాధ్యాయులందరి సహకారముతో 90వేల ఆర్థిక సహాయాన్ని ఈ రోజు వారి స్వగృహమైన కమలాపూరలో అందించడం జరిగింది.నగేష్ గారు లేనిలోటు వారి కుటుంబానికి తీరని లోటని ఉపాధ్యాయులు తీవ్ర సంతాపాన్నితెలియజేశారు. ఈ కార్యక్రమములో ఉపాధ్యాయులు అవాల నరహరి, మఱ్రి అవినాష్, డబ్బెట రవీందర్, కోడిగూటి తిరుపతి, %+%.బలరాం, కొండపాక తిరుపతి, ఆకుల వేణుగోపాల్,దేవోజు నాగరాజు తదితరులు పాల్గొన్నారు. నగేష్ కుటుంబానికి మానవతా దృక్పథముతో ఆర్థిక సహకారన్ని అందించిన జమ్మికుంట మండల ఉపాధ్యాయ బృందానికి హృదయపూర్వక కృతజ్ఞతలని నగేష్ కుటుంబ సభ్యులు తెలియజేశారు.%ఖుఖ% కరీంనగర్ జిల్లాశాఖపక్షాన 10వేల రూపాయల నగదు సహకారన్ని దేవోజు నాగరాజు ఆధ్వర్యములో అందించడం జరిగింది.



## ఘనంగా వట్టే జానయ్య యాదవ్ జన్మదిన వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్, (సెప్టెంబర్ 28) సూర్యాపేట: తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ డీసీఎంఎస్ చైర్మన్ వట్టే జానయ్య యాదవ్ జన్మదిన వేడుకలను సూర్యాపేట జిల్లా పెన్ పహాడ్ మండల కేంద్రంలో టి ఆర్ పి జిల్లా నాయకులు ఆవుల అంజయ్య యాదవ్ ఆధ్వర్యంలో ఆదివారం కేక్ కట్ చేసి, స్వీట్లు, పండ్లను పంపిణీ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భగవంతుడు ఆయురారోగ్యాలను ప్రసాదించాలని ఆకాంక్షించారు. బహుజనులందరు ఏకమై రాజ్యాధికారం దిశగా కృషి చేయాలని అన్నారు.కార్యక్రమంలో ఎల్లాల కోటేష్, గడ్డం హనుమయ్య, సందీప్, నాగరాజు, రమేష్, జాల నాగరాజు, నాగయ్య, విష్ణు, రాము, గోపి, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# సాక్షి భజరంగ్ కు అవార్డు ప్రధానం




నల్గొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: సెప్టెంబర్:28 ఫోటో జెనిక్ ఆర్ట్స్ సర్కిల్ ఆధ్వర్యంలో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఉమ్మడి తెలుగు రాష్ట్రాల పోటీలలో గెలుపొందిన నల్లగొండ జిల్లా సాక్షి సీనియర్ ఫోటో జర్నలిస్ట్ కంది భ జరంగ్ ప్రసాద్ కు ఆదివారం గుంటూరు జిల్లా మోదుకూరు వేమన సాహిత్య వికాస భవనంలో ఆంధ్ర లయోలా కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ సింగారెడ్డి మెల్కియార్, వైస్ ప్రిన్సిపల్, విజువల్ కమ్యూనికేషన్ హెచ్ ఓ డి గడ్డం రాయప్ప, పురావస్తు పరిశోధకులు డాక్టర్ ఏమని శివనాగిరెడ్డి చేతులమీదుగా ఈ అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా అవార్డు పొందినందుకుగాను పలువురు శుభాకాంక్షలు తెలిపారు

## ఫ్యూచర్ సిటీ డెవలప్మెంట్ అథారిటీ భవన నిర్మాణం గ్రీన్ ఫీల్డ్ రేడియల్ రోడ్డుకు సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన.

(ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 28:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం లో..రావిర్యాల టాటా ఇంటర్‌చేంజ్ నుండి ఆమనగల్ వరకు ప్రాంతీయ రింగ్ రోడ్డుకు అనుసంధానంగా గ్రీన్ ఫీల్డ్ రేడియల్ రోడ్డు,ఫ్యూచర్ సిటీ డెవలప్మెంట్ అథారిటీ భవన నిర్మాణ పనుల శంకుస్థాపన కార్యక్రమాన్ని తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయనతో పాటు ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క,ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు,సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్,ముఖ్యమంత్రి సలహాదారుడు వేంనరేందర్ రెడ్డి,ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి,రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు %ఞ% టీఎస్‌యూఎఫ్ఐడీసీ చైర్మన్ చల్లా నరసింహారెడ్డి, మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీ కిచ్చన్న లక్ష్మారెడ్డి, దీపా భాస్కర్ రెడ్డి,టిపిసిసి సభ్యులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.



## నియోజవర్గ ప్రజలందరికీ సద్దులబతుకమ్మ శుభాకాంక్షలు తెలిపిన ప్రణవ్ బాబు



ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట ప్రతినిధి/ రాజు– పూలను,ప్రకృతిని దైవంగా భావించే గొప్ప పండుగ బతుకమ్మ.– మానవ జీవన విధానానికి ఈ పండుగ నిదర్శనం.పూలను దైవంగా భావిస్తూ ప్రకృతిని కాపాడుతూ మహిళలు అత్యంత వైభవంగా జరుపుకునే గొప్ప పండుగ బతుకమ్మ అని,ఎంగిలిపూలతో మొదలై సద్దుల బతుకమ్మ వరకు తొమ్మిది రోజులు తీరొక్క పువ్వులను పూజిస్తూ జరుపుకుంటారని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ తెలిపారు.ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.తెలంగాణ సంస్కృతి,సాంప్రదాయాలకు పుట్టినిల్లు అని ఇక్కడ జరుపుకునే బతుకమ్మ పండుగ చిన్న,పెద్ద తేడా లేకుండా ప్రతి ఇంట్లో ఆనందంగా జరుపుకుంటారని అన్నారు.ఈ సందర్భంగా హుజురాబాద్ ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలని,ప్రతి ఒక్కరూ ఆనందంగా,ఆరోగ్యంగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు.

## వ్యక్తి నిర్మాణం సౌశీల్యం కొరకు అర్ఎస్ఎస్ స్థాపించబడింది

చౌటుప్పల్ : (ప్రజా గొంతుక న్యూస్) చౌటుప్పల్ మండల కేంద్రంలో ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాలు నిర్వహించడం జరిగింది .వ్యక్తి నిర్మాణం వ్యక్తి సౌశీల్యం కొరకు ఆర్ఎస్ఎస్ ను స్థాపించడం జరిగింది. దేశభక్తిని పెంపొండించడానికి ఆర్ ఎస్ ఎస్ కృషిచేస్తున్నది అని కే ముఖ్య వక్త అన్నారు. పంచ పరివర్తన ద్వారా కుటుంబాలలో మార్పు తీసుకుని రావడం జరుగుతుంది పర్యావరణం పాటించాలి అందరం కలిసిఉండాలి గడప లోపల కులం గడప బైట హిందువులం పౌర నియమావళి పాటించాలి దేశం పట్ల భక్తిని కలిగి ఉండాలి సమాజ హితం కోసం అందరిని కలుపుకు పోవాలి ఈ కార్యక్రమంలో ముఖ్య వక్త పాల్గొన్నారు శతాబ్ది ఉత్సవాలలో స్థానిక స్వయం సేవకులతొ పాటు వివిధ గ్రామాలనుండి వందలాది స్వయం సేవకులు పాల్గొన్నారు.అదేవిదంగా వివిధ గ్రామాలనుండి ప్రముఖులు పాల్గొన్నారు.




# ఘనంగా బోనాల పండుగ



ప్రజా గొంతుక న్యూస్ రాయికల్ దేవీ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా రామాజీపేట గ్రామంలో ఆదివారం నాడు శ్రీ నవదుర్గ సేవా సమితి ఆధ్వర్యంలో గ్రామంలో బోనాల పండుగ ఘనంగా జరిగింది. పెద్ద ఎత్తున మహిళలు ఇంటి నుండి బోనాలు తీసుకువచ్చి అమ్మవారికి నైవేద్యంగా సమర్పించారు. అర్చకులు చెరుకు మధు శర్మ వేదమంత్రోచరణల మధ్య అమ్మవారికి పంచామృత అభిషేకాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నవదుర్గ సేవా సమితి సభ్యులు మహిళలు భవాని స్వాములు పాల్గొన్నారు.

## ఎంబిబిఎస్ ఫ్రీ సీట్ సాధించిన విద్య కుసుమం కంచెపోగు సుష్మ




ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు కల్లూరు మండల పరిధిలోగల చెన్నూరు గ్రామ స్థానిక ఎస్సీ కాలనీకి చెందిన ప్రైవేట్ టీచర్ కంచెపోగు ఆనందరావు కృష్ణవేణి దంపతుల ప్రథమ కుమార్తె కంచెపోగు సుష్మ ఎంబిబిఎస్ నందు ఫ్రీ సీట్ సాధించినందుకు గాను స్థానిక గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. వివరాలలోకి వెళితే చెన్నూరు ఎస్సీ కాలనీకి చెందిన కంచెపోగు సుష్మ ఒకటి నుండి పది వరకు కల్లూరు ప్రతిభ విద్యాలయం నందు విద్యను అభ్యసించారు తదుపరి ఇంటర్ విద్యాభ్యాసాన్ని న్యూ విజన్ జూనియర్ కాలేజ్ ఖమ్మం నందు పూర్తిచేసి ఆల్ ఇండియా లెవెల్ లో నిర్వహించిన నీట్ ఎగ్జామినేషన్లో ఆల్ ఇండియా ర్యాంక్ 2 లక్షల 8263,, స్టేట్ ర్యాంక్ 6632,, ఎస్సీ కేటగిరి ర్యాంక్ 389 తో ప్రతిమ మెడికల్ కాలేజ్ కరీంనగర్ నందు ఎంబిబిఎస్ ఫ్రీ సీట్ సాధించారు.. ఇంతటి ఘనతను సాధించిన సుష్మ తల్లిదండ్రులు కంచిపోగు ఆనందరావు ప్రైవేట్ ఉద్యోగిగా జీవితాన్ని కొనసాగిస్తూ తల్లి కృష్ణవేణి వ్యవసాయ కూలిగా పనిచేస్తూ తన కూతురిని ఉన్నత చదువులు చదివించాలి అనే లక్ష్యంతో కష్టపడ్డారు.. వారి కష్ట ఫలితాన్ని వృధా చేయకుండా పలువురికి ఆదర్శంగా నిలుస్తూ ఎంబిబిఎస్ ఫ్రీ సీట్ సాధించిన సుష్మను తల్లిదండ్రులు బంధుమిత్రులు గ్రామస్తులు సుష్మ స్నేహితులు తదితరులు అభినందించారు.



## ఎంబీబీఎస్ ఫ్రీ సీట్ సాధించిన శ్రావ్య శ్రీ కి ఘన సత్కారం

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు మధిర మండలం వంగవీడు గ్రామం స్థానిక ఎస్సీ కాలనీకి చెందిన దర్శి పాపారావు రాజేశ్వరి దంపతుల ప్రధమ కుమార్తె దర్శి శ్రావ్య శ్రీ ఎంబిబిఎస్ ఫ్రీ సీట్ ఖమ్మం మమతా మెడికల్ కాలేజీలో సాధించినందుకు గాను ఈరోజు సన్మానించడం జరిగింది... శ్రావ్య శ్రీ విద్యాభ్యాసం 1 నుండి 7 వరకు మధిర నందు గల సెయింట్ ఫ్రాన్సిస్ స్కూల్ లో విద్యను అభ్యసించడం జరిగింది. తదుపరి 8 నుంచి 10 వరకు ఖమ్మం రూరల్ మండలం దానవాయిగూడెం ఎస్సీ గురుకుల పాఠశాల నందు విద్యను అభ్యసించారు. తదుపరి డి ఆర్ డి ఎ ద్వారా ఇంటర్మీడియట్ విద్యకు ఉచిత సీటును సాధించి విజయవంతంగా పూర్తి చేశారు. ఆల్ ఇండియా లెవెల్లో జరిగిన నీట్ ఎగ్జాం నేషన్ నందు ఫ్రీ సీట్ సాధించి నందుకుగాను వడ్లమూడి వెంకటేశ్వరరావు హెల్త్ ఆఫీసర్, కోట జయరాజ్ రిటైర్డ్ టీచర్ జానుపాటి భాస్కరరావు రిటైర్డ్ బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయ్ మోదుగు సైదులు రైల్వే ఎంప్లాయ్ సరిమళ్ల నవీన్ కుమార్ టీచర్ స్థానిక ప్రజా గొంతుక న్యూస్ మధిర ఆర్ సి ఇంచార్జ్ ఇరుగు పుల్లారావు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## స్తానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్లు ఖరారు..

16 ఎంపీటీసీలు ,38గ్రామపంచాయతీ సర్పంచి రిజర్వేషన్లను ప్రకటించిన అధికారులు.ప్రజాగొంతుక//హత్నూర సెప్టెంబర్ 28// స్తానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో బాగంగా ప్రభుత్వ ఆదేశాలమేరకు హత్నూర జడ్పీటీసీ,ఎంపీపీ,ఎంపీటీసీ ,సర్పంచుల రిజర్వేషన్లను అధికారులు ఖరారు చేశారు.మండలంలోని 16 ఎంపీటీసీ స్థానాలలో జెనరల్ 5, బిసి 7,ఎస్సీ3,ఎస్టీ1,కేటాయించారు.38 సర్పంచి స్థానాలకు బిసి 14,ఎస్సీ8,జెనరల్12,ఎస్టీ4, కేటాయించారు.ఇవి డ్రా ద్వారా ఎంపిక చేసినట్లు అధికారులు తెలిపారు



## బతుకమ్మ ఏర్పాట్లు పరిశీలించిన ఎమ్మెల్యే విజయరమణ రావు

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం పెద్దపల్లి పట్టణంలోని ఎల్లమ్మ గుండమ్మ చెరువు కట్ట వద్ద సోమవారం బతుకమ్మ వేడుకలను దృష్టిలో పెట్టుకొని మహిళలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లను పరిశీలించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాల పరిరక్షణలో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుంటుందని, సద్దుల బతుకమ్మ పండుగలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించామని తెలిపారు.బతుకమ్మ ఆడే ప్రదేశాలు, నిమజ్జన ప్రాంతాల్లో స్థలాలు చదును చేయడం, లైటింగ్, పారిశుద్ధ్యం, ఇతర సౌకర్యాలను పూర్తి స్థాయిలో కల్పించాలని సూచించారు. గ్రామాల్లో పకడ్బందీ ఏర్పాట్లు చేసి మహిళలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలని అన్నారు. బతుకమ్మ, దసరా ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో ప్రజలు ఆనందంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, మున్సిపల్ ఎ.ఈ, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఈర్ల స్వరూప, మాజీ కౌన్సిలర్లు, అధికారులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.




## నాయర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఓనమ్ ఉత్సవాలు.

– బిహెచ్ఎల్ లో ఓనమ్ ఉత్సవాలలో పాల్గొన్న మాదిరి ప్రిథ్వీరాజ్. ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి యువకిశోర్ రామచంద్రపురం సెప్టెంబర్ 28.పటాన్‌చెరు నియోజకవర్గంలోని రామచంద్రాపురం బిహెచ్ఎల్ లో అయ్యప్ప దేవాలయం ఆవరణలో, కేరళ సంబంధిత నాయర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా ఓనం మహొత్సవం కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి టిఆర్ఎస్ పార్టీ నాయకులు, ఎండీర్ ఫౌండేషన్ కో–ఫౌండర్ మాదిరి ప్రిథ్వీరాజ్ ప్రత్యేక అతిథిగా హాజరయ్యారు. నాయర్ అసోసియేషన్ ప్రతినిధులు పృథ్వీరాజ్ ని శాలువా మరియు మోమెంటోతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓనమ్ పండుగ కేవలం కేరళ ప్రజలకు మాత్రమే కాకుండా, మన దేశంలోని సాంస్కృతిక వైవిధ్యానికి ప్రతీక అని, పండుగలు ప్రజల మధ్య ప్రేమ, ఐక్యత, సహకార భావాలను పెంచుతాయని, మనం ఎక్కడి నుంచో వచ్చినా, ఏ భాష మాట్లాడినా, పండుగలే మనందరినీ కలుపుతాయని తెలిపారు. సాంస్కృతిక కార్యక్రమాలు, సంప్రదాయ నృత్యాలు, ఓనసద్య (విందు భోజనం) తో వేడుకలు అంగరంగ వైభవంగా కొనసాగాయి. ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆనందాన్ని పంచుకున్నారు. కార్యక్రమంలో శేర్లింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ , వెస్ట్ జోన్ బిల్డర్ అసోసియేషన్ సభ్యులు మిర్యాల రాఘవరావు , నాయర్ అసోసియేషన్ సభ్యులు, కేరళ రాష్ట్ర కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## అర్ధరాత్రి దాకా అందుబాటులో మటన్

జనగామ లో అక్టోబర్? 1న రాత్రి 12 గంటల వరకు మాంసం విక్రయాలుప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ: ఈ సంవత్సరం విజయదశమి అక్టోబర్? 2 న రావడంతో చాలామంది మాంసం ప్రియులు అయోమయంలో పడిపోయారు.ఎందుకంటే అదే రోజు గాంధీ జయంతి ఉండడంతో నిబంధనల ప్రకారం మాంసం దుకాణాలు బంద్? ఉంటాయి.పండుగ రోజే గాంధీ జయంతి రావడంతో వింధు ఎలా చేసుకోవాలనే యోచనలో ప్రజలు ఉన్నారు.అయితే ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని మటన్? షాపు నిర్వాహకులు ఓ నిర్ణయం తీసుకున్నారు.దసరా పండుగకు ముందు రోజైన అక్టోబర్? 1 బుధవారం రోజు అర్ధరాత్రి వరకు మాంసం విక్రయిస్తామని ఆరె కటిక సంఘం జనగామ అధ్యక్షుడు కె.హరిప్రసాద్? ప్రకటించారు.పండుగ ముందు రోజు బుధవారం రాత్రి 12 గంటల వరకు మటన్? షాపులు తెరిచే ఉంటాయని,వినియోగదారులు గమనించాలని,ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.అలాగే పట్టణ ప్రజలకు,జిల్లా ప్రజలకు సద్దుల బతుకమ్మ,దసరా పండుగ శు భాకాంక్షలు తెలిపారు.ప్రతి ఒక్కరూ సంతోషంగా పండుగ జరుపుకోవాలని కోరారు.



RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# పలు దుర్గామాత అమ్మవారి మంటపాలను దర్శించుకున్న పృథ్వీరాజ్.



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి యువ కిషోర్ రామచంద్రపురం సెప్టెంబర్ 28.శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో పటాన్చెరువు నియోజకవర్గంలో పలు అమ్మవారి మండపాలను సందర్శించిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు మరియు ఎండీర్ ఫౌండేషన్ కో-ఫౌండర్ మాదిరి ప్రిథ్వీరాజ్. పటాన్‌చెరు పట్టణంలోని ప్రాంతాలలోని నర్ర బస్తి, ఎం.జీ రోడ్, బండ్లగూడ పరిధిలోని బాలాజీ నగర్, అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని కిష్టారెడ్డిపేటలో శ్రీదుర్గామాత మండపాలను బీఆర్ఎస్ నాయకులు మరియు ఎండీర్ ఫౌండేషన్ కో-ఫౌండర్ మాదిరి ప్రిథ్వీరాజ్ సందర్శించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రిథ్వీరాజ్ మాట్లాడుతూ, అమ్మవారి ఆశీస్సులతో ప్రతి కుటుంబం సంతోషంగా, ఆరోగ్యంగా, ఐశ్వర్యంతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించారు.

# సిద్దిపేట జిల్లాలో పలువురు తహాశీల్దార్ల బదిలీలు: ఉత్తర్వులు జారీచేసిన జిల్లా కలెక్టర్ శ్రీమతి హైమావతి.

(ప్రజాగొంతుక.రిపోర్టర్.బాలకృష్ణ) సెప్టెంబర్:28:: సిద్దిపేట న్యూస్:: సిద్దిపేట జిల్లాలో పలువురు తహాశీల్దార్లను బదిలీ చేస్తూ జిల్లా కలెక్టర్ శ్రీమతి హైమావతి ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. నంగునూరు తాహాశీల్దారు సరితను మార్కుక్, ప్రవీణ్ రెడ్డిని దూల్మిట్టకు, దూల్మిట్ట మధును అక్కన్నపేటకు, మరియు అక్కన్నపేట అనంతరెడ్డిని కలెక్టరేట్ కు, భూంపల్లి మల్లికార్జున్ రెడ్డిని కొండపాకకు, శ్యాంను భూంపల్లికి, రూరల్ డిటి రాజేశంను రాయపోల్, డీటీ రఘువీర్ రెడ్డికి వర్గల్, డీటీ మాధవికి నంగునూరు పూర్తి బాధ్యతలు అప్పగిస్తున్నట్లు కలెక్టర్ ఉత్తర్వులు విడుదల చేశారు.



## తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఫలితాలలో

# ప్రతిభ చూపిన రాయికల్ వాసి

ప్రజా గొంతుక న్యూస్/ రాయికల్ ప్రతినిది రమాపతి రావు తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రకటించిన ఫలితాల్లో జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణానికి చెందిన ఆర్మూరి శివకుమార్ %o/శీ% (లేట్)శంకర్ బీటెక్ పూర్తిచేసి యూ పి ఎస్ సి లో నాల్గవ ప్రయత్నంలో ప్రతిభ కనబరిచి రాష్ట్ర సచివాలయం లోని అత్యంత కీలకమైన మరియు ముఖ్యమంత్రి ఆధ్వర్యం లో నడిచే జనరల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్ట్మెంట్ (జి ఎ డి) డిపార్ట్మెంట్ లో సెక్షన్ ఆఫీసర్ గా ఉద్యోగం సంపాదించారు కుటుంబ సభ్యులు పట్టణ వాసులు అభినందనలు తెలియజేస్తూ సంతోషం వ్యక్తం చేశారు.





# ఘనంగా వట్టే జానయ్య యాదవ్ జన్మదిన వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్, (సెప్టెంబర్ 28)సూర్యాపేట: జిల్లా కేంద్రంలోని వాణిజ్య భవన్ సెంటర్లో తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ డిసిఎంఎస్ చైర్మన్ వట్టే జానయ్య యాదవ్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని ఆదివారం టి ఆర్ పి నాయకులు భారీ కేక్ కట్ చేసి వట్టే జానయ్య యాదవ్ కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో పండ్లు బ్రెడ్లు పంపిణీ చేసి రక్తదానం నిర్వహించారు. భగవంతుడు సంపూర్ణ అష్టైశ్వర్యాలు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆకాంక్షించారు. టిఆర్ పి పార్టీని బహుజనులు ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు అన్నెపర్తి రాజేష్, కుంభం నాగరాజు, టి ఆర్ పి నాయకులు వల్లాల సైదులు యాదవ్, కుంభం వెంకన్న యాదవ్, బొమ్మగాని సైదులు,ఆవుల అంజయ్య యాదవ్, బొల్లె సైదులు, మీర్ అక్బర్, చింతకాయల జానయ్య, సురేష్, బోళ్ల కరుణాకర్, మల్లేష్, కవిత, వట్యాల శేఖర్, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



# అమ్మవారి అనుగ్రహం అందరి పై ఉండాలి

– చౌటుప్పల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు బత్తుల విప్లవ్ కుమార్ గౌడ్చౌటుప్పల్: (ప్రజా గొంతుక న్యూస్) అమ్మవారి అనుగ్రహం ఎల్లవేళలా అందరిపై ఉండాలని బత్తుల విప్లవ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ కంతమహేశ్వర స్వామి కమాన్ దగ్గర భగత్ సింగ్ నగర్ కాలనీ లో గత 4 సంవత్సరాలుగా దేవీ నవరాత్రి ఉత్సవాలను వైభవపీతంగా నిర్వహిస్తున్నారు.ఈ కార్యక్రమానికి బత్తుల విప్లవ్ కుమార్ గౌడ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం వారి చేతుల మీద ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుర్వి నర్సింహ గౌడ్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం గౌడ్, మాజీ కౌన్సిలర్ సందగళ్ళ విజయ సతీష్ గౌడ్, భావన్లోపల్లి ఆనంద్, సతీష్ లింగస్వామి శివశంకర్, రాజశేఖర్, నరేందర్, అంకిత్, మచ్చేందర్,మరియు కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు



# నవరాత్రి ఉత్సవాల ప్రత్యేక ఆకర్షణ... ఎలక్ట్రికల్ స్కూటీ లక్కీడ్రా

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం ఓదెల మండల కేంద్రంలోని శ్రీ కోదండ రామాలయంలో ప్రతి సంవత్సరం ఘనంగా నిర్వహించే దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలు ఈ ఏడాది మరింత వైభవంగా జరగనున్నాయి. నిర్వాహకులు వరుసగా 29వ సంవత్సరంగా ఈ ఉత్సవాలను నిర్వహించడంతో పాటు భక్తులకు వినూత్న కార్యక్రమాలను అందిస్తున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక ఆకర్షణగా ఎలక్ట్రికల్ స్కూటీ లక్కీ డ్రా కూపన్‌ను ప్రవేశపెట్టారు. ఒక్క కూపన్ ధర రూ.100గా నిర్ణయించగా, ప్రతి ఒక్కరూ పాల్గొని అదృష్టవంతుడిగా స్కూటీ గెలుచుకునే అవకాశం పొందవచ్చు. అక్టోబర్ 2వ తేదీ విజయదశమి పర్వదినం సందర్భంగా డ్రా నిర్వహించి విజేత పేరును ప్రకటించనున్నారు. భక్తులు, గ్రామస్తులు, పరిసర ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకొని ఉత్సవాలను విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరుతున్నారు. మరిన్ని వివరాల కోసం సంప్రదించవలసిన ఫోన్ నంబర్: 99089 83159.

# మహచండీ రూపంలో వనదుర్గమ్మ



ప్రజాగొంతుక (పాపన్నపేట, సెప్టెంబర్ 28)మెదక్ జిల్లా ఏడుపాయల వనదుర్గా క్షేత్రంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. నారింజ రంగు వస్త్రాల అలంకరణలో ఆదివారం వనదుర్గమ్మ (కాళరాత్రి) మహాచండీ గా భక్తులకు దర్శనమిచ్చింది. అర్చకులు పార్థివ శర్మ రాజగోపురంలో మాతకు విశేష పూజలు నిర్వహించారు. గోకుల్ షెడ్ లో ఉత్సవ మూర్తి కీ అర్చకులు శంకర్,రాజేష్ శర్మలు ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు .



# డాక్టర్ పోతుగంటి వీరాచారికి మరో జాతీయ సాహితీకిరీటిఅవార్డు

ప్రజా గొంతుక న్యూస్, (సెప్టెంబర్ 28) సూర్యాపేట:నిరంతర సాహితీ కార్యక్రమాలతో ప్రపంచంలోనే అతిపెద్ద సాహితీ సంస్థగా పేరుంది,సాహితి చరిత్రలో ప్రభంజనం సృష్టిస్తున్న ఐ.ఎస్.ఓ గుర్తింపు పొందిన మొట్ట మొదటి సాహితీ సంస్థ,నాన్ స్టాప్ కార్యక్రమాలతో 36 ప్రపంచ రికార్డులు సాధించిన ఏకైక సాహితీ సంస్థ శ్రీ శ్రీ కళా వేదిక, తెలుగు అసోసియేషన్ ఆఫ్ నేషనల్ అకాడమీ బుక్ రికార్డు, తెలుగు రైటర్స్ అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలోతెలుగు భాష,తెలుగు సంస్కృతి, తెలుగు వైభవం తెలుగు సాహిత్యం, తెలుగుకళల పరిరక్షణ కోసం శ్రీ శ్రీ కళా వేదిక మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కత్తిమండ ప్రతాప్ సారథ్యంలో నిరంతరం సాహిత్య సామాజిక సేవా కార్యక్రమాలతో ప్రభంజనం సృష్టిస్తున్న శ్రీ శ్రీ కళావేదిక సాహితీ పట్టాభిషేక మహోత్సవం -2025- సెప్టెంబర్ 28 ఆదివారం బిర్లా ఆడిటోరియంలో,గరిమెళ్ళ రాజేందర్ ప్రసాద్ ఆధ్వర్యంలో హైదరాబాదు నందు సాహితీ పట్టాభిషేక మహోత్సవం అత్యంత వైభవంగా రెండు తెలుగు రాష్ట్రాల నుండి కాక కర్ణాటక,ఒరిస్సా నుండి రెండు వందల మంది కవులు,కవయిత్రులు, రచయితలు పాల్గొన్న కార్యక్రమంలో సూర్యాపేట పట్టణానికి చెందిన కవి,రచయిత, సామాజిక కార్యకర్త, సాహితీ రత్న డా.పోతుగంటి వీరాచారి,అక్షర సేవలను గుర్తించి,సాహిత్య సంస్కృతిక తపనను, సృజనాత్మకత ప్రతిభను గుర్తించి, తెలుగు సాహిత్యానికి చేస్తున్న అమూల్యమైన కృషికి గౌరవార్థం, లిజాతీయ సాహితీ కిరీటి పురస్కారాన్ని శ్రీ శ్రీ కళావేదిక అంతర్జాతీయ చైర్మన్ డాక్టర్ కత్తిమండ ప్రతాప్, తెలంగాణ రచయితల సంఘం అధ్యక్షులు డాక్టర్ నాలేశ్వరం శంకరం, డాక్టర్ గారు ఎర్ర సతీష్ , జాతీయ అధ్యక్షురాలు ఈశ్వరి భూషణం,డాక్టర్ పార్థసారథి, డేబా విజయ కుమార్ గారు చేతుల మీదుగా పురస్కారాన్ని ప్రశంస పత్రం మెమోటో శాలువ,పూలదండతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పోతుగంటి వీరాచారి మాట్లాడుతూ ఈఅవార్డు అందజేసిన శ్రీశ్రీ కళావేదిక అంతర్జాతీయ చైర్మన్ డా. కత్తిమండ ప్రతాప్, జాతీయ అధ్యక్షురాలు జి. ఈశ్వరీ భూషణం, జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్. టి. పార్థసారథి, మరియు జాతీయ, హైదరాబాద్ జిల్లా కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వీరాచారిని కవి మిత్రులు,బంధు మిత్రులు అభినందించారు.




# అక్టోబర్ 6 న చౌటుప్పల్ లో వికలాంగులు మరియు చేయూత పెన్షన్ దారుల మహాసభ.

ముఖ్య అతిథిగా హాజరు కానున్న ఎమ్మార్పియస్ అధినేత పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ.చౌటుప్పల్:(ప్రజా గొంతుక న్యూస్)చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగారం గ్రామంలో ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు చీమ గండ్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో వృద్ధులు వికలాంగుల చేయూత పెన్షన్ దారుల సమావేశం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి మాదిగ పాల్గొని మాట్లాడుతూ అక్టోబర్ 6 వ తేదీన చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో చౌటుప్పల్,పోచంపల్లి, సంస్థాన్ నారాయణపురం,రామన్నపేట,మండలాల పెన్షన్ దారుల మాహా సభ జరుగుతుంది అని ఈ సభకు నాలుగు మండలాల పరిధిలో ఉన్న అన్ని గ్రామాల నుండి అన్ని రకాల చేయూత పెన్షన్ దారులు మహాసభకు పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు . ఈ కార్యక్రమంలో వికలాంగుల సంఘం నాయకులు, గడ్డం ప్రభాకర్, ఎమ్మార్పీఎస్ మున్సిపాలిటీ అధ్యక్షులు ఎర్ర శంకర్, మరియు వికలాంగులు,వృద్ధులు,అధిక సంఖ్యలో పాల్గొన్నారు

RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# ఓదెలలో దుర్గామాత ప్రత్యేక పూజలు చేసిన మాజీ ఎమ్మెల్యే దాసరి

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం ఓదెల మండల కేంద్రంలోని దుర్గామాత కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు దుర్గామాత ప్రత్యేక పూజల్లో మాజీ శాసనసభ్యులు దాసరి మనోహర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆయన హిందువుల అత్యంత ముఖ్యమైన పండుగల్లో దసరా ఒకటని, విజయదశమి లేదా దసరా పేరుతో జరుపుకునే ఈ పర్వదినం ముందు తొమ్మిది రాత్రులు భక్తిశ్రద్ధలతో అమ్మవారిని పూజించడం ప్రత్యేకత అని తెలిపారు. శరన్నవరాత్రుల్లో అమ్మవారిని ఒక్కో రోజు ఒక్కో రూపంలో అలంకరించి పూజించడం ఆనవాయితీగా కొనసాగుతున్నదని, దక్షిణాయనంలో వచ్చే ఈ పండుగ వెనుక ఎంతో ప్రాధాన్యత ఉందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఓదెల మండల అధ్యక్షుడు ఐరెడ్డి వెంకటరెడ్డి, మండల కన్వీనర్ డా. సతీష్, మండల ప్రధాన కార్యదర్శి మోగిలి, విలేజ్ ప్రెసిడెంట్ రమేష్, మాజీ మార్కెట్ కమిటీ సభ్యులు కుమార్, నరేష్, మాజీ రైతు సమితి కన్వీనర్ మహేందర్, మాజీ ఆలయ ధర్మకర్త వెంకటస్వామి, కుమార్ నాయకులు, కార్యకర్తలు శ్యామ్, శ్రవణ్, మల్లయ్య, గ్రామ ప్రజలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# ఆటో యూనియన్ కి మద్దతుగా మారబోయిన రవి యాదవ్

శేరిలింగంపల్లి ప్రతినిది, సెప్టెంబర్ 28 (ప్రజాగొంతుక) : శేరిలింగంపల్లిలోఎచ్ సి యూ డిపో ఎదురగా ఉన్న ఆటో యూనియన్ కార్మికులు బీఆర్ఎస్ పార్టీకి మద్దతు ఇస్తూ మారబోయిన రవి యాదవ్ ఆధ్వర్యంలో ఆటో యూనియన్ లోని ఆటోలన్నిటికీ దసరా పండుగ పోస్టర్ ను మారబోయిన రవి యాదవ్ చేతుల మీదుగా అతికించి దసరా పండగ పోస్టర్ను విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు మారబోయిన రవి యాదవ్ మాట్లాడుతూ ఈ ప్రభుత్వం ఆటో కార్మికులకు పథకాలు ఇస్తామని చెప్పి ఇవ్వకుండా ఆటో కార్మికులను మోసం చేస్తుంది, కావున ఆటో కార్మికులందరికీ న్యాయం చేయడానికి, వారి యొక్క కష్టసుఖాలను బిఆర్ఎస్ నాయకత్వం ముందుండి చూస్తుందని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ట్రేడ్ యూనియన్ లీడర్ వేముల మారన్న, పరశురాముడు యాదవ్, సజుభాయ్, సైదులు, ఎల్ల స్వామి, శామప్ప, కే.ఎన్.రాములు, ప్రభాకర్ గౌడ్, గడ్డం శ్రీనివాస్, శంకర్, కొండకల్ శ్రీనివాస్, మల్లేష్ ముదిరాజ్, స్వామినాథ్, వెంకట్ రెడ్డి, నవీన్ గౌడ్, గంగాధర్ గౌడ్, మున్నా, సురేష్ యాదవ్, సతి గౌడ్, శ్రీకాంత్ యాదవ్, స్వామి ముదిరాజ్, వద్దే శ్రీనివాస్, సాయి నందన్ ముదిరాజ్, పవన్, శ్రీశైలం యాదవ్, ప్రేమ్, రాజు, వెంకట్ యాదవ్, బాలరాజ్, శ్రీకాంత్ రెడ్డి, ఆటో యూనియన్ కార్మికులు, బీఆర్ఎస్ కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో జీహెచ్ఎంసీ కార్పొరేటర్లతో రాష్ట్ర అధ్యక్షులు సమీక్షా సమావేశం

పాల్గొన్న గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి శేరిలింగంపల్లి ప్రతినిది, సెప్టెంబర్ 28 (ప్రజాగొంతుక) : బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచంద్రరావు గారి అధ్యక్షతన, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతమ్ రావు మరియు పార్టీ సీనియర్ నాయకులు గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి గారి పర్యవేక్షణలో జీహెచ్ఎంసీ కార్పొరేటర్లతో సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి సహా పలు డివిజన్ల కార్పొరేటర్లు పాల్గొన్నారు.



ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచంద్రరావు మాట్లాడుతూ %-% ప్రజల సమస్యలకు తక్షణ స్పందన ఇవ్వడం, అభివృద్ధి పనులకు ప్రాధాన్యత కల్పించడం ప్రతి కార్పొరేటర్ ప్రధాన కర్తవ్యం అని పేర్కొన్నారు. ప్రజలతో ఎల్లప్పుడూ సన్నిహితంగా ఉండి, ఏ సమస్య వచ్చినా వెంటనే పరిష్కారం చూపేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే కార్పొరేటర్లు తమ విభాగాల్లో ప్రజల ఆరోగ్యం, మౌలిక వసతులు, శుభ్రత వంటి అంశాలపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ, ప్రజల్లో అవగాహన పెంచాలని ఆయన అన్నారు. సమష్టిగా కృషి చేసి ప్రజా ప్రయోజనాల కోసం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండాలని సూచించారు. అంతేకాకుండా కార్పొరేటర్లు తమ ప్రాంతాల్లో ప్రభుత్వ పథకాలు ప్రతీ ఒక్కరికి చేరేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. పేద ప్రజలకు అందుబాటులో వైద్య సదుపాయాలు, తాగునీరు, మురుగు నీటి సమస్యల పరిష్కారం వంటి అంశాలపై దృష్టి పెట్టాలని సూచించారు. ప్రజలతో ప్రత్యక్ష సంప్రదింపులు కొనసాగిస్తూ వారానికి ఒకసారి విభాగ స్థాయి సమీక్షలు నిర్వహించాలన్నారు. పార్టీ బలపరచడంలోనూ, ప్రజా సేవలలోనూ కార్పొరేటర్లు ముందుండాలని స్పష్టం చేశారు. జీహెచ్ఎంసీ పరిధిలో ఉన్న ప్రతి డివిజన్ ప్రజల సమస్యలు ఒకటే కాబట్టి, సమష్టిగా కలిసి పనిచేస్తేనే ఫలితాలు మెరుగ్గా ఉంటాయి అని ఆయన చెప్పారు.

# జూనియర్ అసిస్టెంట్ నుంచి డిప్యూటీ తహశీల్దార్



ప్రజాగొంతుక (పాపన్నపేట సెప్టెంబర్ 28) ఇటీవల విడుదలైన గ్రూప్-2 ఫలితాల్లో పాపన్నపేటకు చెందిన అర్జున్ రెడ్డి 18వ ర్యాంకు సాధించి డిప్యూటీ తహసీల్దార్గా ఎంపికయ్యారు. ప్రస్తుతం అర్జున్ రెడ్డి హవేలీ తహశీల్దార్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్గా పనిచేస్తూ, కలెక్టరేట్లో డిప్యుటేషన్పై విధులు నిర్వర్తిస్తున్నారు. తాజాగా డిప్యూటీ తహశీల్దార్ పోస్టుకు ఎంపిక కావడం పట్ల అర్జున్ రెడ్డి తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.



# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ప్రజా గొంతుక ప్రతినిధి/ ఖమ్మం 2002-2003 విజ్ఞాన్ విద్యానికేతన్ చెరువు మాధవరం, నేలకొండపల్లి మండలం ఖమ్మం జిల్లా ఫంక్షన్ హాల్ శాంతినగర్ లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు ఇందులో పూర్వ విద్యార్థులతో పాటు పాఠశాల లో పని చేసిన ఉపాధ్యాయులు పాల్గొన్నారు. పాఠశాల కరస్పాండ్ అయిన చీర్ల కోటేశ్వరరావు గారు మరియు ఉషారాణి గారు మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు చేయడం ద్వారా మన పాఠశాల వైభవాన్ని అందరికీ తెలిసేలా చేయడం ఆనందంగా ఉంది అన్నారు. కార్యక్రమంలో లింగస్వామి సర్, పున్నయ్య సర్, వెంకటేశ్వర్లు సర్, రఫీ సర్, హిదాయతుల్లా సర్ , రంగారావు సర్, నాగేశ్వరరావు సర్ మరియు విద్యార్థులు విద్యార్థినులు గత జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు